దేశ దేశాల్లో మహిళా దినోత్సవ వేడుకలు

6

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 214 | విజయవాడ, శనివారం 9 మార్చి 2024 | 6+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 9 March 2024 | Rs

గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గింపు

న్యూఢిల్లీ : వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.100 తగ్గిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రకటించారు. తాజా తగ్గింపుతో 14.2 కేజీల ఎల్‌పిజి సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803గా ఉంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఈ తగ్గింపును మోడీ అభివర్ణించారు. బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి పదేపదే ఇంధన ధరలు పెంచుతూ వచ్చిన మోడీ సర్కార్ ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనే వంట గ్యాస్ ధర తగ్గించి నాటకాలు ఆడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 2021-23 మధ్యలోనే ఏకంగా సిలిండర్ ధర రూ.300 చొప్పున పెరిగింది. కోవిడ్ విపత్తు సమయంలోనూ బిజెపి ప్రభుత్వం కనికరం లేకుండా ఇంధన ధరలు బాదేసింది. 2020 జూన్ నుంచి వంట గ్యాస్‌పై సబ్సిడీని సైతం మోడీ ప్రభుత్వం నిలిపింది. 'ఉజ్వల' లబ్ధిదారులకు మాత్రమే ప్రస్తుతం సబ్సిడీ ఉంది.

పడిగాపులు!

- ఢిల్లీలోనే చంద్రబాబు, పవన్
- బిజెపి పెద్దలతో భేటీ నేటికి వాయిదా
- ఆత్మగౌరవం ఏమైంది?

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో, అమరావతి బ్యూరో

బిజెపితో పొంతన కోసం టిడిపి, జనసేన న్యూఢిల్లీలోనే పడిగాపులు పడుతున్నాయి. పొత్తులు, సీట్ల సర్దుబాటు కోసం గురువారం ఢిల్లీ వెళ్లిన ఇరువురు పార్టీల అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ బిజెపి పెద్దలతో సమావేశం కోసం శుక్రవారం రోజంతా నిరీక్షించారు. కేంద్ర హోం మంత్రి, బిజెపి కీలక అగ్రనేత అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో రెండో దఫా చర్చల కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలవాల్సి ఉంది. అయితే అమిత్ షా పార్టీ అంతర్గత చర్చల్లో ఉండటంతో అపాయింట్ మెంట్ ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో టిడిపి నేత గల్లా జయదేవ్ నివాసం (అశోక రోడ్డు 50)లో చంద్రబాబు, హోటల్ తాజ్ మాన్‌సింగ్‌లో బస చేసిన పవన్ కల్యాణ్ శుక్రవారం ఉదయం నుంచి బిజెపి నేతల కబురు కోసం వేచిచూస్తూ కాలం గడిపారు. చివరికి కమలం అధినేతల నుంచి కబురు రాకపోవడంతో భేటీ శనివారానికి వాయిదా పడినట్లు తెలిపారు. అమిత్ షా శనివారం ఉదయం పాట్నాకు వెళ్లాల్సివుంది. అదే రోజు పాట్నా బయల్దేరేలోగా ఉదయం 10-11 గంటల మధ్యలో చంద్రబాబు, పవన్‌తో ఆయన భేటీ అవుతారని సమాచారం.

తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పెద్దలతో చర్చల కోసం ఢిల్లీలో వేచిచూస్తున్నారు. ఒకప్పుడు తెలుగు ప్రజలను అవమానించారని ఎన్‌టిఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడికి ఇప్పుడు ఆత్మగౌరవం దక్కని పరిస్థితి ఏర్పడింది. 14 ఏళ్లు ముఖ్యమంత్రి, కేంద్రాన్ని నడిపిన యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా వ్యవహరించిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రి అపాయింట్‌మెంట్ కోసం వేచిచూడటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2014-18 మధ్య ఎన్‌డిఎలో ఉండి, ఆ తరువాత బయటకు వచ్చి, తాజాగా జతకట్టడంపై ఇప్పటికే టిడిపి శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మైనారిటీ ఓట్లు దూరమవుతాయన్న ఆందోళన ఆ పార్టీ నేతలను కలవరపరుస్తోంది. దీనికితోడు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా పడిగాపులు కాసేలా చేయడంపై టిడిపి శ్రేణులు భగ్గుమంటున్నాయి. ఒక్కశాతం ఓట్లు కూడా లేని పార్టీ కరుణా కటాక్షాల కోసం ఆత్మగౌరవాన్ని పక్కనపెట్టి వేచిచూడడమేమిటని ప్రశ్నిస్తున్నాయి.

నమాజు చేస్తున్నవారిపై ఢిల్లీ పోలీస్ దాష్టీకం

- కాలితో తన్నిన ఎస్‌ఐ
- తీవ్రంగా ఖండించిన సిపిఎం

2

రబీలోనూ బీళ్లే

14 లక్షల ఎకరాల్లో లేని సాగు • అన్ని పంటలూ తక్కువే • ముగిసిన సీజన్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఈ మారు రబీ భారీ తరుగులో ఉంది. సాధారణ సాగు విస్తీర్ణంలో దాదాపు 14 లక్షల ఎకరాల తగ్గుదల నమోదు చేసింది. నార్మల్‌లో 75 శాతమే పంటలు సాగయ్యాయి. పాతిక శాతం విస్తీర్ణంలో విత్తనం పడక చేలు బీడు పడ్డాయి. రబీ సాధారణ సాగు విస్తీర్ణం 55.95 లక్షల ఎకరాలుకాగా ఇప్పటి వరకు 41.85 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారు. అన్ని పంటలూ తగ్గాయి. ఆహార ధాన్యాలు 26 శాతం తగ్గాయి. ఆహార పంటల్లో ప్రధానమైన వరి 29 శాతం తగ్గింది. రబీలో పప్పుధాన్యాలు ఎక్కువ సాగు వేస్తారు. పప్పుశనగ మూడున్నర లక్షల ఎకరాల్లో (32 శాతం) పడలేదు. మినుములు 28 శాతం, పెసలు 39 శాతం సాగు కాలేదు. చివరికి మొక్కజొన్న కూడా తగ్గింది. నార్మల్‌లో 25 శాతం మైనస్. నూనెగింజలు సైతం 25 శాతం సాగు కాలేదు. ఈ గణాంకాలు మార్చి మొదటి వారంలోనివి. రబీ సీజన్ ఫిబ్రవరితోనే ముగుస్తుంది. మార్చి నెలలో ఎక్కడో అడపాదడపా పంటలు సాగవుతాయి. సాగునీటి వసతి కలిగిన ప్రాంతాల్లో మాత్రం వరి నాట్లు వేస్తారు. అదీ చాలా చాలా పరిమితం.

విపత్తులు... సర్కారీ వైఫల్యం

నైరుతి, ఈశాన్య రెండు కాలాల్లోనూ రైతులను వర్షాభావం వెంటాడింది. ఇప్పటికీ 13 జిల్లాల్లో, అత్యధిక మండలాల్లో లోటు వర్షపాతమే కొనసాగుతోంది. డిసెంబర్‌లో వచ్చిన మిచౌంగ్ తుపాను వానలే వానలు. అనంతరం వర్షాలేమీ పడలేదు. అటు కరువు ఇటు తుపాన్ దెబ్బతో రైతులు రబీలో పెద్దగా పంటలు సాగు చేయలేకపోయారు. సాధారణంగా ఒక సీజన్‌లో నష్టపోతే తదుపరి కాలంలో ఆ లోటు తీర్చుకునేందుకు రైతులు ఏదో ఒక పంట వేస్తారు. కానీ ఈసారి అటువంటి పరిస్థితులేమీ కనిపించట్లేదు. కరువు, తుపాన్ వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై స్వల్పకాలిక, ఆరుతడి పంట విత్తనాలను పంపిణీ చేశామంటున్నప్పటికీ వాటి సాగు పెరగకపోగా తగ్గింది.

నీటి కొరతతో వరి బంద్

ప్రాజెక్టుల్లో నీటి కొరత వలన గోదావరి డెల్టా మినహా తతిమ్మా చోట్ల ప్రభుత్వం వరి వేయొద్దంది. భూగర్భ జలాలు ఉన్నప్పటికీ బోర్ల కింద సైతం వరి వద్దని ఆదేశించింది. కేవలం ఆరుతడి పంటలే వేయమంది. కొన్ని చోట్ల వాటిక్కూడా అదనుకు సరిపడా నీరు విడుదల చేయలేకపోయింది. కరెంట్ కోతలతో బోర్ల కింద వరి సాగుకు ఇబ్బందులేర్పడ్డాయి. దాంతో ఎన్నడూ లేని విధంగా ఈ తడవ రబీలో వరితో పాటు అన్ని పంటలూ తగ్గాయి.

రబీ సాగు (లక్షల ఎకరాలు)

పంట	నార్మల్	సాగైంది	తగ్గుదల
వరి	19.77	14.07	5.70
చిరుధాన్యాలు	8.00	6.47	1.53
పప్పుధాన్యాలు	22.77	16.72	6.05
ఆహారధాన్యాలు	50.55	37.27	13.28
నూనెగింజలు	3.50	2.57	0.93
మొత్తం	**55.95**	**41.85**	**14.10**

చట్టబద్ధమైన 'మద్దతు'తోనే రైతుకు మనుగడ

6

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

- సందర్శకులతో పోటెత్తిన శైవక్షేత్రాలు
- శ్రీశైలం, శ్రీకాళహస్తిలో సందర్శకులకు ఇక్కట్లు

ప్రజాశక్తి- యంత్రాంగం

మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. రాష్ట్రంలోని శైవక్షేత్రాలు కిక్కిరిశాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తిల్లో సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర పండగ హోదా కలిగిన పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ తిరునాళ్లు అంగరంగ వైభవంగా జరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సందర్శకులు వాహనాలు, ఎడ్ల బండ్లు, కాలినడకన భారీగా తరలివచ్చారు. భారీ విద్యుత్ ప్రభలతో కొండ పరిసరాలు రకరకాల కాంతులతో వెలుగొందాయి. రాష్ట్ర ప్రభుత్వం తరుఫున స్వామి వారికి పట్టు వస్త్రాలను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు సమర్పించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ దంపతులు మిగతా 7లో

సందర్శకులతో కిటకిటలాడుతున్న శ్రీశైల క్షేత్రం

మత్స్యకారుల ఆందోళన ఉద్రిక్తం

- బోటు దహనం చేసి నిరసన
- 'అరబిందో' పైపులైను తొలగించాలని డిమాండ్

3

11న ఎస్‌బిఐల ముందు నిరసన

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు
- ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్

2

సిపిఎం మహిళా ప్రణాళికను ఆవిష్కరిస్తున్న వి.శ్రీనివాసరావు, తదితరులు

బిజెపితో టిడిపి, జనసేన పొత్తు

రాష్ట్రానికి అంధకారమే

- గ్యాస్ ధర తగ్గింపు కంటితుడుపు చర్య : శ్రీనివాసరావు
- సిపిఎం మహిళా ప్రణాళిక ఆవిష్కరణ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేయడమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అభ్యున్నతికి తీసుకోవాల్సిన అంశాలపై సిపిఎం రూపొందించిన ప్రణాళికను ఈ సమావేశంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రణాళిక కేవలం మహిళలకే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందన్నారు. మహిళల హక్కులు కాపాడడం, వారికి రక్షణ కల్పించడం, మహిళా ఉద్యమాల్లో మిగతా 2లో

39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

- వాయనాడ్ నుంచి రాహుల్‌గాంధీ పోటీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ శుక్రవారం తొలి జాబితాను విడుదల చేసింది. 39 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాను పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్‌తో కలిసి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోమారు వాయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. రాజ్‌నంద్‌గావ్ నుంచి ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భుపేశ్ బఘెల్, అలప్పుజ నుంచి కెసి వేణుగోపాల్, తిరువనంతపురం నుంచి శశిధరూర్ పోటీ చేయనున్నారు. ఈ సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ తొలి జాబితాలో ఉన్న 39 మందిలో 15 మంది జనరల్.. 24 మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనార్టీ అభ్యర్థులని అన్నారు. 12 మంది అభ్యర్థులు 50 ఏళ్ల లోపువారని చెప్పారు. ఎనిమిది మంది అభ్యర్థులు 50 నుంచి 60 ఏళ్ల మధ్యవారని తెలిపారు. మిగిలిన 19 మంది 61 ఏళ్లు పైబడినవారని చెప్పారు. తమ లక్ష్యం ఎక్కువ సీట్లను గెలుచుకుని బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమేనన్నారు.

తెలంగాణలో 4 స్థానాలకు ఖరారు

తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఇందులో 4 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. జహీరాబాద్ నుంచి సురేశ్ కుమార్ షెట్కర్, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్‌లను అభ్యర్థులుగా ప్రకటించింది.

తొలిజాబితాలో సీట్లు పొందిన అగ్రనేతలు రాహుల్‌గాంధీ, భూపేష్ భఘేల్, కెసి.వేణుగోపాల్

విశాఖలో మరో కొండకు గుండు!

పనుల వెనుక సర్కారు అండ? • రూ.400 కోట్ల విలువైన భూమికి టెండరు • రాత్రి వేళల్లో చదును

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరం చుట్టూగల మధురవాడ-రుషికొండ ప్రాంతాల్లోని ఎత్తయిన కొండలన్నీ ఒక్కొక్కటిగా కబ్జాకు గురవుతున్నాయి. రుషికొండకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మరో కొండపై జరుగుతున్న పనులపై విశాఖలో తాజాగా చర్చ జరుగుతోంది. కబ్జాదారులకు సర్కార్ అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే ఇటువైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మధురవాడ సర్వే నెంబరు 427/1 పరిధిలోని పనోరమ హిల్స్ ఏరియాలో అదానీ డేటా సెంటర్ కోసం ఇచ్చిన కొండకు ఆనుకుని మరో కొండ చుట్టూ గడిచిన 15 రోజులుగా రాత్రుళ్లు అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడ కొండ చుట్టుకొలత సుమారు 30 ఎకరాల వరకూ ఉండగా ఎకరా సుమారు రూ.50 కోట్ల విలువ పలుకుతోంది. ఇక్కడ పది ఎకరాలకు పైగా అంటే రూ.400 కోట్ల మార్కెట్ విలువ పలికే స్థలాన్ని ఇప్పటికే అక్రమంగా చదును చేసేశారు. రాత్రి వేళల్లో మాత్రమే ఈ పనులు జరుగుతుండడంతో ఇది కచ్చితంగా కబ్జానని స్థానికులు అంటున్నారు. అనుమతులు ఉంటే రాత్రి వేళల్లో పనులు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రుషికొండపై 9.2 ఎకరాల్లోగల ఎపి టూరిజానికి చెందిన రిసార్ట్స్‌ను కొట్టేసి కొండ చుట్టూ తవ్వకాలు చేసి 20 ఎకరాలకుపైగా నిర్మాణాలకు విస్తరించి ప్రభుత్వమే రుషికొండను కబ్జా చేసిందన్న ఆరోపణలు, కోర్టుల్లో పిటిషన్‌లు నడుస్తున్న తరుణంలో మరో కొండపై ఈ తరహా పనులు జరగడం చర్చనీయాంశమైంది.

చదును పనులు సాగుతున్న కొండ ఇదే..

ముఖ్యమంత్రికి చెందిన సంస్థ అంటూ రెవెన్యూలో చర్చ?

తాజాగా చదును పనులు జరుగుతున్న కొండకు సంబంధించి బెంగళూరుకు చెందిన అంతర్జాతీయ విద్యా సంస్థకు సుమారు 12 ఎకరాలను కేటాయించినట్టు తెలుస్తోంది. ఎకరా రూ.31 లక్షలకు ప్రభుత్వం కేటాయించినట్లు సమాచారం. ఇదే విషయమై విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయ పరిధి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌ను 'ప్రజాశక్తి' వివరణ కోరగా, గతంలో ఇక్కడ కొంత భూమిని బెంగళూరుకు చెందిన అంతర్జాతీయ విద్యా సంస్థకు కేటాయించినట్లు తెలిపారు. అయితే, కొండను ఎంత మేరకు చదును చేస్తున్నారో పరిశీలిస్తామని చెప్పారు. కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు చెందిన అంతర్జాతీయ విద్యా సంస్థ కోసమే ఇక్కడ పనులు జరుగుతున్నాయన్న చర్చ రెవెన్యూ వర్గాల్లో జరుగుతోంది.

మూడు బైకులు ఢీ

- ఐదుగురు దుర్మరణం
- జాతరకు వెళ్తుండగా అర్ధరాత్రి ఘటన

ప్రజాశక్తి- అరకులోయ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అరకులోయ మండలంలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 11.50 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాదల పంచాయతీ పరిధిలోని దుమ్మగుడ్రి - నందివలస గ్రామాల మధ్యలో మూడు ద్విచక్ర వాహనాలు మలుపు వద్ద చీకట్లో ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. సమీపంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మరణించారు. మహాశివరాత్రి సందర్భంగా నందివలస జాతరకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుల్లో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి, బొల్లెరి కమలాకాంత్, లోతేరు గ్రామానికి చెందిన త్రినాథ్, భార్గవ్ ఉన్నారు. ఇంకొకరి పేరు తెలియాల్సి ఉంది. పరిస్థితి విషమంగా ఉన్న ముగ్గురిని విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తున్నారు.

సభకు బస్సులివ్వండి

- ఆర్‌టిసి ఎమ్‌డికి అచ్చెన్నాయుడు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి - జనసేన ఉమ్మడిగా నిర్వహించనున్న సభకు అద్దె బస్సులు ఇవ్వాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డికి శుక్రవారం లేఖ రాశారు. ఈ నెల 17న చిలకలూరిపేటలో ఉమ్మడి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు సభకు హాజరై తిరిగి వారి ఇళ్లకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం అత్యవసరమని పేర్కొన్నారు. గతంలో తమ పార్టీ సభలకు అద్దె బస్సులు ఇవ్వాలని అనేక సార్లు కోరినా ఇవ్వలేదని అన్నారు. అధికార పార్టీకి మాత్రమే అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో తగదని పేర్కొన్నారు.

టిడిపితోనే మహిళా సాధికారత : యనమల

మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యమని శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. టిడిపి వ్యవస్థాపకులు మహిళలకు ఆస్తి హక్కు కల్పించడంతోపాటు రిజర్వేషన్లను కూడా ఇచ్చి ప్రోత్సహించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబు డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం లభించేలా అవకాశాలు కల్పించారని తెలిపారు. జగన్ చర్యలతో మహిళల భద్రత గాలిలో దీపమైందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో కొరవడిన మహిళా రక్షణను టిడిపి - జనసేన ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తుందని టిడిపి సీనియర్ నాయకులు నన్నపనేని రాజకుమారి విలేకరుల సమావేశంలో అన్నారు.

275 మందికి సూపర్ న్యూమరీ పోస్టులు

- ప్రభుత్వం కసరత్తు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అర్బన్ ప్రాంతాల్లోని (యుఎల్‌బి) వార్డు సచివాలయాల్లో బికామ్ విద్యార్హత ఉన్న వ్యక్తులకు సూమర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం జిఓ 41ని విడుదల చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో 2019లో మెరిట్ లిస్ట్‌తో ఎంపికైన 275 మంది బికామ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ సెక్రటరీ (గ్రేడ్-2) నియామక ఉత్తర్వులు ఇవ్వకుండా ప్రభుత్వం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తొలుత హైకోర్టును, అనంతరం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తక్షణమే 275 మందికి పోస్టిం గులు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందువల్ల ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగ నియామకాలు చేపట్టే ప్రక్రియను 8 వారాల్లో ముగించాలని మున్సిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం పోస్టింగులు ఇవ్వకుండా ఉండటంతో మెరిట్ సాధించిన అభ్యర్థులు ఈ సమయానికి సర్వీస్ కోల్పోవాల్సి వచ్చిందనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది.

బిజెపి గడ్డిపోచ

- ఎవరు ఎన్ని పార్టీలతో కలిసినా జగన్‌దే మళ్లీ అధికారం: సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ఎన్నడూ ఒంటరి పోరాటం చేయదని, పొత్తులు లేకుండా రాజకీయం చేయలేని స్థితిలో వుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బిజెపికి రాష్ట్రంలో ఎన్ని ఓట్లు వున్నాయో అందరికీ తెలుసునని పేర్కొ న్నారు. అలాంటి గడ్డిపోచతో ఒడ్డున పడాలనే చందంగా చంద్రబాబు.. బిజెపి, జనసేన పొత్తుల కోసం తహతహలాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం టిడిపి అంపశయ్యపై వుందన్నారు. అందుకే పొత్తుల కోసం ఢిల్లీలో కూర్చున్నారని అన్నారు. ఈసారి కొత్తగా బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలతో పోవాలని అనుకుంటున్నారని విమర్శిం చారు. అందుకే పిసిసి పగ్గాలను షర్మిలకు ఇప్పిం చారని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసినా ప్రజలు నమ్మరని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు.

చంద్రబాబు దోపిడీని హైకోర్టే నిర్ధారించింది

చంద్రబాబు అవినీతి పరుడు, దోపిడీ దారుడు అని తెలంగాణ హైకోర్టు నిర్ధారించిందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సిఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు 20 ఏళ్ల క్రితం చేసిన మహా దోపిడీని చూసి తెలంగాణ హైకోర్టు సైతం విస్తుపోయిందన్నారు. ఒరిజినల్ ఐఎంజితో సంబంధం లేకుండా 850 ఎకరాల భూమిని అక్రమంగా కట్టబెట్టేశారని విమర్శించారు. కేబినెట్ ఆమోదం లేకుండా జిఓలు ఇచ్చారని తెలిపారు. ఈ భూముల విలువ రూ.లక్ష కోట్లు వుంటుందని అన్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఈ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అమరావతిలోనూ 1,700 ఎకరాలను బోగస్ కంపెనీలకు కట్టబెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్‌మెంట్, రింగ్ రోడ్డు నిర్మాణంలో చంద్రబాబు అనేక స్కామ్‌లు చేసి జైలుకెళ్లారని విమర్శించారు.

11న ఎస్‌బిఐల ముందు నిరసన

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు
- ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్రాంచ్‌ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు, గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంకు అందించాలని, 13వ తేదీలోగా ఆ వివరాలను ఎన్నికల కమిషన్ బహిర్గతపర చాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందని ఆయన తెలిపారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఆ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని పేర్కొన్నారు.

ఆ వివరాలు వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ గడువు ముగుస్తున్న తరుణంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించి, జూన్ 30 కల్లా కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపిందని పేర్కొన్నారు. అంటే ఎన్నికలు ముగిసేవరకూ బాండ్ల వివరాలు వెల్లడించకుండా పన్నాగం పన్నిందని స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

తన కార్యాకలాపాలన్నిటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్దిరోజుల్లో పొందుపరిచి ఇవ్వలేక పోయిందంటే నమ్మశక్యంగా లేదని తెలిపారు.

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఒత్తిళ్ల కారణంగానే ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎస్‌బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

- ప్రజాశక్తిలో మహిళా దినోత్సవ సభలో ఎడిటర్ బి తులసీదాస్
- హాజరైన ఇఎస్‌ఐ అధికారి

మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇఎస్‌ఐ అధికారి పి. పార్వతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజాభివృద్ధిలో వారి పాత్ర వెలకట్టలేనిదని ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని ప్రజాశక్తి కేంద్ర కార్యాలయంలో వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో తులసీదాస్ మాట్లాడుతూ.. మహిళ పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు పరాధీనురాలిగానే వుండాలని చెప్పే మనువాదుల పాలనలో మహిళల హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. రిజర్వేషన్లు ఇస్తున్నట్లు చెబుతూనే 2029 నుండి అమలు చేస్తామని చెప్పడం బిజెపికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని విమర్శించారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై దాడులకూ అడ్డూ అదుపు లేదని, మణిపూర్ ఘటనే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇఎస్‌ఐ అధికారి పి పార్వతి మాట్లాడుతూ.. ప్రజాశక్తిలో మహిళా దినోత్సవం నిర్వహించుకోవడం ద్వారా మహిళా పక్షపాతిగా నిలిచిందని తెలిపారు. అంతకుముందు మహిళలు, చిన్నారులు ప్రదర్శించిన కళారూపాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతి ప్రదానం చేశారు. సబ్ ఎడిటర్ ఎస్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో చీఫ్ జనరల్ మేనేజర్ వై అచ్యుతరావు, ఎస్ భవాని, టి విష్ణువర్ధిని, వై అరుణ పాల్గొన్నారు.

అవినీతిపై గొంతెత్తాలి

- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అధ్యక్షులు జస్టిస్ భవానీ ప్రసాద్
- ఎన్నికల వ్యవస్థ దీర్ఘనిద్ర నటిస్తోంది : నిమ్మగడ్డ

సభలో మాట్లాడుతున్న భవానీ ప్రసాద్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

చుట్టూ జరుగుతున్న అవినీతిని గమనించి దానికి వ్యతిరేకంగా గొంతెత్తాలని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించడం నేర్చుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అధ్యక్షులు, ఉమ్మడి హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ జి.భవానీ ప్రసాద్ అన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు అవగాహన రాష్ట్ర స్థాయి కళాజాతా ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం కర్నూలులోని లలిత కళాసమితిలో నిర్వహించారు. గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కల్కూర అధ్యక్షతన నిర్వహించిన సభలో భవాని ప్రసాద్ మాట్లాడుతూ.. ఓటును సక్రమంగా వినియోగించుకోక పోతే రాజ్యాంగానికి అన్యాయం చేసినట్లు అవుతుందని చెప్పారు. ప్రజలంతా ఒక్క మాట మీదకు వచ్చి నిలదీస్తా రన్న భయం రాజకీయ నాయకుల్లో రాకపోతే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల్లో మంచి అభ్యర్థులను ఎన్నుకుంటే పరిపాలనలో మంచి జరుగుతుందన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి, పూర్వ ఎన్నికల ప్రధానాధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఓటును నిబద్ధతతో ఒక విలువైన సాధనంగా మలుచుకోవాలని, అప్పుడే జవాబు దారి కలిగిన నాయకులు ఎన్నికవుతారని తెలిపారు. నేడు రాష్ట్రంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతే భవిష్యత్తును పణంగా పెట్టినట్టేనని చెప్పారు. ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి తప్పించి సచివాలయ సిబ్బందిని బిఎల్‌ఒలుగా నియమించడం వల్ల లోపాలు ఏర్పడతాయన్నారు. రాష్ట్రంలో ఎన్నికల వ్యవస్థ దీర్ఘనిద్ర నటిస్తోందని, అన్యాయం జరుగుతుంటే తాపేదారులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఓటు వేయకపోతే ప్రభుత్వ పథకాలు రావని ప్రలోభ పెట్టడం అనైతికమన్నారు. అనంతరం కళాకారులు తమ ఆట, పాటలతో ఓటర్లను చైతన్య పరిచారు. కార్యక్రమంలో పూర్వ కలెక్టర్ రాం శంకర్ నాయక్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఓర్వకల్లు మహిళా సమాఖ్య గౌరవాధ్యక్షులు విజయ భారతి, కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య పాల్గొన్నారు.

అరకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో పోటీ : సిపిఎం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం, చిత్రంలో సురేంద్ర, అప్పలనర్స

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

రానున్న ఎన్నికల్లో అరకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు బరిలో ఉంటారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం తెలిపారు. ఆదివాసీల సమస్యలపై పోరాడే సిపిఎం గెలుపునకు విజ్ఞులైన ఏజెన్సీ ప్రాంత మేధావులు, నిరుద్యోగులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. పాడేరులో శుక్రవారం జరిగిన సిపిఎం అల్లూరి జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో లోకనాథం మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థుల విషయంలో రాష్ట్ర కమిటీ ఫైనల్ చేయనుందని చెప్పారు. తమ ప్రాంతం కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత ఎన్నో ఆశలతో ఎదురుచూసిన ఆదివాసీలకు నిరాశే ఎదురైందన్నారు. ఆదివాసీ సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ఆదివాసీ నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని, జిఒ నంబర్ 3కి ఆర్డినెన్సు తేవాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, ఆదివాసీ హక్కులను కాపాడాలని కోరుతూ ఈ నెల పదిన తలపెట్టిన ఏజెన్సీ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. ఈ బంద్ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకమైనదని తెలిపారు. జిఒ నెంబర్ 3ని సుప్రీం కోర్టు రద్దు చేసి మూడేళ్లు దాటినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు దిష్టిబొమ్మల్లా మారారని విమర్శించారు. ఏజెన్సీలో పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించాలని, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో ఆదివాసీలను నిరాశ్రయులుగా మార్చడానికి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా బాక్సైట్ మైనింగ్ ఆగిన విషయాన్ని గుర్తు చేశారు.

కాఫీ, మిరియాలు, అటవీ ఉత్పత్తులకు గిరాకీ ఉన్నా గిరిజన రైతులు మాత్రం నష్టపోతున్నారని, వారికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మాతృభాష వలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరారు. రాష్ట్రానికి, ఆదివాసీలకు ద్రోహం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జత కట్టడమంటే ఆదివాసీలకు అన్యాయం చేయడమేనని తెలిపారు. ఈ తరుణంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం సిపిఎం కృషి చేస్తోందని చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర, జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పాల్గొన్నారు.

నమాజు చేస్తున్నవారిపై ఢిల్లీ పోలీస్ దాష్టీకం

- కాలితో తన్నిన ఎస్‌ఐ
- తీవ్రంగా ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇంద్రలోక్ ప్రాంతంలో నమాజు చేస్తున్న వ్యక్తులపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. నమాజు చేస్తున్నవారిని చెదరగొట్టేందుకు ఇంద్రలోక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ బూటు కాళ్లతో తన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిపై స్థానికులకు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు దాష్టీకానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రోడ్డుపై నమాజు చేస్తున్న వ్యక్తులను ఎస్‌ఐ కాలితో తన్నుతున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

అత్యంత నిరంకుశమైన ఈ దాడిని సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. అక్రమ, అనైతిక చర్యకు బాధ్యులైన పోలీసులపై జాప్యం లేకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే ఢిల్లీ పోలీసులు ఈ దాష్టీకానికి ఒడిగట్టారని విమర్శించారు. దేశ రాజధానిలో మతపరమైన ఉద్రికత్తలు రెచ్చగొట్టే లక్ష్యంతోనే ఈ దాడి చేయించినట్లు తెలుస్తోందని సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. మత విద్వేషాలు రెచ్చగొట్టే ఇలాంటి చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్‌టిసి బస్సుల్లో కొండపైకి వచ్చారు. సాధారణ సందర్శకులతోపాటు క్యూలో నిల్చుని దర్శనం చేసుకున్నారు. కొండపై ఏర్పాట్లను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, వి.చిరంజీవి, ఎల్.అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు ఎం.గిరిధర్, పి.రామకృష్ణారెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజ్, ఎస్‌పి వై.రవిశంకర్‌రెడ్డి తదితర ప్రముఖులు సందర్శించుకున్నారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైల క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా యాత్రికులు లక్షలాదిగా తరలివచ్చారు. దీంతో, ఈ క్షేత్రం కిటకిటలాడింది. అయితే, పారిశుధ్యం, తాగునీరు, ఎండ నుంచి రక్షణకు చేసిన ఏర్పాట్లు సక్రమంగా లేక యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పదకొండు రోజుల పాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రి రోజు సాయంకాలం ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పాగాలంకరణ చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్శకుల కోసం దేవస్థానం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవం ఏర్పాట్లలో అధికారులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో సామాన్య సందర్శకులు ఇబ్బందులు పడ్డారు. నాయకుల, పోలీసుల జోక్యం ఎక్కువ కావడంతో దర్శనాలు గందరగోళంగా మారాయి. అధికారులు క్యూలైన్లను అడ్డదిడ్డంగా, ఎక్కడ మెట్టు ఉన్నాయో తెలియని విధంగా ఏర్పాటు చేశారు. దీంతో, కొంతమంది సందర్శకులు మెట్లను తన్నుకొని పడిపోయారు. శివరాత్రి రోజున ఏటా మధ్యాహ్న సమయం వరకూ సుమారు 70 వేల మంది దర్శించుకునేవారు. ఈసారి ఆ సంఖ్య 50 వేలకు కూడా చేరువ కాలేదని సమాచారం. అయినా, సందర్శకులకు అవస్థలు తప్పలేదు. సందర్శకుల ఇబ్బందులపై దేవస్థానం ఇఓను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఆయన స్పందించలేదు.

యువతుల విద్యా రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తు

- 'కలలకు రెక్కలు' పేరుతో పథకం ప్రకటించిన చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'కలలకు రెక్కలు' అనే కొత్త పథకాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తమ ప్రభుత్వం వచ్చాక దీనిని అమలు చేస్తామని మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎక్స్ (ట్విట్టర్)లో పొందుపరిచారు.

ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలు పై చదువులు చదివేందుకు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుందని తెలిపారు. కోర్సు కాలానికి రుణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.

కలలకు రెక్కలు పథకంలో పేరును kalalakurekkalu.com వెబ్‌సైట్‌లో ఇప్పుడే నమోదు చేసుకోవాలని కోరారు. మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు.

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి

పార్టీ నిర్ణయాలను, తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని టిడిపి నేతలతో చంద్రబాబు చెప్పారు. తొలి జాబితాలో ప్రకటించిన ఆయా నియోజకవర్గాల పరిస్థితు లపై పార్టీ నేతలతో శుక్రవారం ఢిల్లీ నుంచి ఫోన్‌లో మాట్లాడారు. యర్రగొండపాలెం, పార్వతీపురం, నంద్యాల, కళ్యాణదుర్గం, కురుపాం నియోజకవర్గ అభ్యర్థులతోపాటు పార్టీలోని అసంతృప్తి నాయకులతో చర్చించారు. టికెట్ కేటాయించిన వారి గెలుపు కోసం కృషి చేయాలని సూచిం చారు. ఉంగుటూరు, పిఠాపురం, పోలవరం, నర్సాపురం, కాకినాడ రూరల్, తాడేపల్లిగూడెం, విశాఖ సౌత్, పాల కొండ, అనంతపురం, తిరుపతి, యలమంచిలి నియోజక వర్గాల అభ్యర్థులతోపాటు అసంతృప్తి నేతలతోనూ చర్చించారు.

వైసిపి కర్నూలు, అమలాపురం పార్లమెంటు సమన్వయకర్తల నియామకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో రెండు పార్లమెంటు, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి సమన్వయకర్తలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కర్నూలు పార్లమెంటు సమన్వయకర్తగా బివై రామయ్య, అమలాపురం పార్లమెంటు సమన్వయకర్తగా రాపాక వరప్రసాద్, రాజోలు నియోజకవర్గ సమన్వయకర్తగా గొల్లపల్లి సూర్యారావును నియమించారు.

విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగిన 'రీటా నేర్పిన పాఠం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ పుణ్యవతి, ప్రక్కన స్వరూపరాణి, ఉషారాణి, రమాదేవి, జహీదా

అధ్యయనశీలి బృందాకరత్

- ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి
- బృందా జ్ఞాపకాలు 'రీటా నేర్చిన పాఠం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళా ఉద్యమకారిణి, ఐద్వా జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి బృందాకరత్ అధ్యయన శీలి అని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి అన్నారు. అధ్యయనాన్ని ఆచరణలోకి తీసుకొచ్చి మహిళా సమస్యలపై పోరాటం చేశారని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా బృందాకరత్ జ్ఞాపకాలు 'రీటా నేర్చిన పాఠం' పుస్తకాన్ని పుణ్యవతి శుక్రవారం ఆవిష్కరించారు. కరత్ ఉద్యమ నేపథ్యం, ఎంచుకున్న రాజకీయాల వైపు రావడానికి దారితీసిన పరిస్థితులను పుస్తకంలో పొందుపరిచారని తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఐద్వా, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది. పుస్తక రచయిత, అనువాదకురాలు కె ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుణ్యవతి మాట్లాడుతూ.. పీడిత వర్గాలు తరపున, దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో స్త్రీల సమస్యలను ఎలా అంతర్భాగం చేయాలో ఈ పుస్తకం చదవడం ద్వారా అర్థమవుతాయని చెప్పారు. వియత్నాంపై అమెరికా చేసిన యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం అందించిన నాయకుల్లో బృందాకరత్ ఒకరని తెలిపారు. పెట్టుబడిదారీ వర్గంలో పుట్టినా కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులయ్యారని చెప్పారు. పుచ్చలపల్లి సుందరయ్య సలహా మేరకు ఢిల్లీలోని కార్మికోద్యమంలో పనిచేశారని అన్నారు. దేశంలో విధించిన ఎమర్జెన్సీ సమయంలో టెక్స్‌టైల్ కార్మికుల కుటుంబంలో నివసించారని, ఆ సమయంలోనే మహిళలపై జరుగుతున్న గృహ హింస, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకున్నారని చెప్పారు. వీటిని రాజకీయ అజెండాలో తీసుకొచ్చారని పేర్కొన్నారు. లైంగిక దాడి, హింస, మనోవర్తి, గృహ హింస వంటి అంశాలపై సుభాషిణి ఆలీ, సుశీల గోపాలన్, మైథిలి వంటి వారితో కలిసి పెద్దయెత్తున ఉద్యమాలు చేశారని వివరించారు. ఈ ఫలితంగా కొన్ని చట్టాల్లో మహిళలకు అనుకూలంగా మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజా జీవితంలో, ఉద్యమాల్లో మహిళల పాత్ర లేకుండా ముందుకు వెళ్లలేమని బృందా అభిప్రాయపడ్డారని అన్నారు. మహిళోద్యమంలో తమకు సైద్ధాంతికంగా అనేక సలహాలు ఇచ్చారని తెలిపారు. ప్రజలతో ఉంటున్న అనుభవంతోపాటు సైద్ధాంతిక అవగాహన కూడా ఆమెకు ఉండటం వల్లే బృందా ఉద్యమాలు నడిపారని చెప్పారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ.. దేశ విప్లవోద్యమ రాజకీయాల్లో బృందా కీలక స్థానంలో ఉన్నారని చెప్పారు. ఆమె అనుభవాలను ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని, ఇలాంటి సమయంలో బృందా అనుభవాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఐద్వా నాయకులు కె స్వరూపరాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మైక్రోఫైనాన్స్ సంస్థలు మహిళలకు రుణాలు పేరుతో వేధించిన సమయంలో సర్వే చేయాలని ఐద్వాలో ఉన్న తమకు బృందా చెప్పారని తెలిపారు. స్థానిక సమస్యలపై పోరాటం చేసే సమయంలో మహిళలను కలుపుకోవాలని సూచించారని చెప్పారు. పుస్తకంలో ఎక్కడా కూడా తాను అని బృందా ఉపయోగించలేదని, తాము అని చెప్పారని ఉషారాణి వివరించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె లక్ష్మయ్య వందన సమర్పణ చేసిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జహీదా ప్రసంగించారు.

బెంగళూరులో నీటికి కటకట

బెంగళూరు : వేసవి ప్రారంభంలోనే బెంగళూరు నగర వాసులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. నగరవాసుల నీటికష్టాల్ని తీర్చడానికి వాహనాలను కడగడం, తోట పని, వినోదం కోసం వాటర్ ఫౌంటైన్‌ల వంటి వాటికి నీటిని ఉపయోగించడాన్ని నిషేధిస్తూ బెంగళూరు నీటి సరఫరా, మురుగునీటి బోర్డు (బిడబ్ల్యుఎస్‌ఎస్‌బి) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల్ని ఉల్లంఘించిన వారికి పౌర సంఘం ఐదువేల రూపాయల జరిమానా విధించింది. మళ్లీ మళ్లీ ఉల్లంఘించిన వారికి ఐదువేల జరిమానాకి మరో ఐదు వందలు జోడించబడు తుందని పౌర సంఘం ఆదేశాల్లో తెలిపింది. దీనికోసం బిడబ్ల్యుఎస్‌ఎస్‌బి ప్రత్యేక కాల్ సెంటర్‌ని కూడా ప్రారంభించింది. ఈ ఉత్తర్వులను పౌరులు ఉల్లంఘిస్తే వెంటనే 1916కు కాల్‌చేయాలని కోరింది. మాల్స్, సినిమా హాల్స్‌లో కూడా తాగునీరు, రోడ్లు శుభ్రం చేయడం, ఇతర క్లీనింగ్ పనులకు మాత్రమే నీటిని వినియోగించాలని (బిడబ్ల్యుఎస్-ఎస్‌బి) ఆదేశాలు జారీ చేసింది. బెంగళూరు నగరంతోపాటు పలు జిల్లాల్లో కూడా నీటికొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. నీటికొరతను తీర్చేందుకు బెంగళూరు నగరపాలక సంస్థలు, జిల్లా యంత్రాగం నగరంలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అనవసర ప్రయోజనాల కోసం తాగునీటి వినియోగాన్ని నిషేధించేందుకు చట్టం 1964 33, 34 ప్రకారం బిడబ్ల్యుఎస్‌ఎస్‌బి ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నీటికొరతను తీర్చేందుకు బెంగళూరు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

రాష్ట్రానికి అంధకారమే

(మొదటిపేజీ తరువాయి)

పురుషులు కూడా అండగా నిలవడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మహిళల అభ్యున్నతికి అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బిజెపితో పొత్తు పెట్టుకోవడం ద్వారా ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని టిడిపి, జనసేన పార్టీలను ఆయన ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలను పదేళ్లగా అమలు చేయకుండా రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేసిందన్నారు. అటువంటి పార్టీతో ఇప్పటివరకు వైసిపి లోపాయికారి ఒప్పందం చేసుకొని విభజన చట్టం హామీల అమలును పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమేనని చెప్పారు. పదేళ్లపాటు గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి మహిళా దినోత్సవం పేరుతో రూ.100 తగ్గిస్తున్నట్టు ప్రధాని ప్రకటించడాన్ని కంటితుడుపు చర్యగా అభివర్ణించారు. దేశంలో గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.400కు విక్రయించవచ్చని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నంలో భాగంగా తాత్కాలికంగా రూ.100 ధర తగ్గించారన్నారు. నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో అభివృద్ధి గురించి మాట్లాడారని, 2019లో ఉగ్రవాదాన్ని బూచిగా చూపారని, 2024లో అయోధ్య రామాలయం గురించి ఎక్కువగా మాట్లాడుతూ ప్రజలను మతం పేరుతో విడగొట్టే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రజలకు పంచి పెడతానన్న మోడీ తన హామీని ఇంతవరకు నిలుపుకోలేదని గుర్తు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 2017-18 నుంచి 2022-23 వరకూ రూ.12,008 కోట్ల ఎన్నికల బాండ్లలో అత్యధిక శాతం బిజెపికి అందాయని తెలిపారు. ఎన్నికల బాండ్ల వివరాలు ఇచ్చేందుకు జూన్ 30 వరకూ గడువు కావాలని సుప్రీంకోర్టుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం చెప్పించిందన్నారు. వివరాలన్నీ ఒక రోజులో ఇవ్వచ్చున్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ సంస్థల నుంచి అక్రమంగా విరాళాలు పొందిన బిజెపి నిజాయితీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి పాలనలో మనుధర్మం అమలుకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. గత పదేళ్లలో దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని తెలిపారు. కంటితుడుపుగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించారని, బిల్లు ఆమోదించినా ప్రస్తుత ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు కావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బి కోటేశ్వరి, ఎల్ అరుణ, సుధాకిరణ్ పాల్గొన్నారు.

మహిళా ప్రణాళికలోని ముఖ్యాంశాలు

- సమాన పనికి సమాన వేతనం
- దిశ చట్టానికి చట్టబద్ధత . మహిళా మిత్రలుగా పోలీస్ స్టేషన్‌లు. మహిళ, పౌర హక్కులను గౌరవిస్తూ ప్రత్యేక చట్టం చేయాలి
- మద్య నియంత్రణ, మత్తు మందుల నివారణకు చర్యలు
- మహిళలపై హింసను అరికట్టడానికి చర్యలు
- పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి చట్టం
- కోటి మందికిపైగా ఉన్న డ్వాక్రా మహిళల రుణాలపై సున్నా వడ్డీ
- ఉత్పత్తికి అవసరమైన శిక్షణ. మార్కెటింగ్ గ్యారెంటీ, పొదుపు సొమ్ముతో అంతర్గత రుణాలు
- ధరలు పెరగకుండా చౌక ధరల దుకాణాలలో నిత్యావసరాలు తక్కువ ధరకు సరఫరా
- శ్రామిక మహిళలకు ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు
- శ్రామిక మహిళలకు గుర్తింపు కార్డులిచ్చి మెటర్నటీ సదుపాయాలతో సహా సంక్షేమ చర్యలు

స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా అడుగులు

- శశిభూషణ్ కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పూర్తిస్థాయి స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రభుత్వం ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూపకల్పన చేసిన ఒడిఎఫ్ ప్లస్ ఎన్‌బిఎం సర్వే యాప్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో ఇంజినీరింగ్ అధికారులు ప్రస్తుతం మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కూడా సర్వే ద్వారా సేకరించాలన్నారు. తడి, పొడి చెత్త సేకరణలో గృహాల వద్దే విభజన జరిగేలా చర్యలు తీసుకునేందుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త సేకరణకు సమకూర్చిన ట్రాక్టర్లు, ఆటోలు, ట్రై సైకిళ్ల వినియోగం, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు కన్నబాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి రీజనల్ కో-ఆర్డినేటర్‌గా పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరుపతి పార్లమెంటు స్థానానికి కూడా రీజనల్ కో-ఆర్డినేటరుగా నియామకమయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే చిత్తూరు, అనంతపురం, హిందూపురం పార్లమెంటు స్థానాలకు రీజనల్ కో-ఆర్డినేటరుగా వ్యవహరిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరుపతి పార్లమెంటు స్థానానికి కూడా రీజనల్ కో-ఆర్డినేటరుగా వ్యవహరిస్తారని పేర్కొంది.

ఎదురెదురుగా బైకులు ఢీ

- ముగ్గురు యువకులు మృతి

ప్రజాశక్తి - ఆచంట (పశ్చిమగోదావరి)

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలంలో గురువారం అర్ధరాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఆచంట పంచాయతీ పరిధిలోని గొల్లపల్లివారి చెరువుకు చెందిన రొక్కాల అభిరామ్ (22) తన స్నేహితుడైన పెదపేటకు చెందిన చదలవాడ ఆనంద్ (22)తో కలిసి తూర్పుపాలెం నుంచి ద్విచక్ర వాహనంపై ఆచంటకు బయలుదేరారు. మరోవైపు పోడూరు మండలం పండితవల్లూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌కు చెందిన చుక్క దుర్గారావు (29), పండితవల్లూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీచెరువు గట్టుకు చెందిన పితాని సాయి.. ఆచంటలో శివరాత్రి ఉత్సవాల వీక్షణ అనంతరం ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణమయ్యారు. ఇరువూరు ఆచంట-మార్టేరు రోడ్డులోని కొఠాలపర్రు వంతెన వద్ద ఎదురెదురుగా వీరి వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అభిరామ్, ఆనంద్, దుర్గారావు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన సాయిని ఆస్పత్రికి తరలించారు. దుర్గారావుకు భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి గ్రూప్-1 హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-1 హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో ఆదివారం నుంచి పొందుపరచనుంది. ఈ మేరకు కమిషనర్ కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. psc.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లా కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని కమిషన్ మార్గదర్శకాలను పాటించాలని పేర్కొన్నారు.

మహిళల రక్షణకు చర్యలు

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళల రక్షణ, సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు.

'కల్కి ఆశ్రమ నిర్వాహకులను ప్రాసిక్యూట్ చేయాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చిత్తూరు జిల్లా వరదయ్యపాలెం వద్ద డీకేటి భూములను, అటవీశాఖ భూములను ఆక్రమించిన కల్కి భగవాన్ (విజయ్ కుమార్) ఆశ్రమ నిర్వాహకులను ప్రాసిక్యూట్ చేయాలని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఆదేశించిందని ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ఉపాధ్యక్షులు నార్నే వెంకటసుబ్బయ్య తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. కల్కి భగవాన్ ఆశ్రమ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయాలని దాదాపు 16 సంవత్సరాల తర్వాత హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. భక్తి ముసుగులో ఇంతకాలం మోసం చేస్తూ వచ్చిన కల్కి భగవాన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. విలేకరుల సమావేశంలో ఏఆర్‌రెడ్డి, హేతువాద నాయకులు కోటేశ్వరరావు, రామ్మూర్తి రెడ్డి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపట్టిన సిపిఎం నాయకులు

పాడేరులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

ఏజెన్సీలో ఆదివాసీ జన రక్షణ దీక్షలు

- 10న మన్యం బంద్
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఈ నెల 10న చేపట్టనున్న ఏజెన్సీ బంద్‌కు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ జన రక్షణ దీక్షలు చేపట్టారు. జిఒ నెంబర్ 3కి చట్ట బద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని, గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలను ఆదివాసీ అభ్యర్థులకే కల్పించాలని, స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ ఈ నెల 10న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఏజెన్సీ బంద్‌కు మద్దతుగా ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో దీక్షలనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని వైసిపి సర్కారు పూర్తిగా తలొగ్గి గిరిజన చట్టాలను, హక్కులను కాలరాస్తోందన్నారు. గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నిర్వీర్యం చేసి ఆదివాసీల బతుకుల్లో చిచ్చుపెట్టిందని విమర్శించారు. గిరిజనులను పట్టించుకోని బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. ఆదివాసీ మాతృభాష వలంటీర్లను రెన్యువల్ చేయాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షలను సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడుతూ గిరిజనులకు నష్టం చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించిన హక్కులను కాలరాస్తూ గిరిజనులకు ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. వన సంరక్షణ పేరుతో బిజెపి ప్రభుత్వం 1/70 చట్టానికి తూట్లు పొడుస్తోందని, ఐదో షెడ్యూల్లో ఉన్న గిరిజన సంపదైన గనులు, ఖనిజాలు, విలువైన భూములను కార్పొరేట్లకు, పెట్టు బడిదారులకు నైవేధ్యంగా పెడుతోందని దుయ్యబట్టారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని, రద్దు చేసిన జిఒ 3పై ఆర్డినెన్స్ ఇవ్వాలని, అటవీ భూముల చట్ట సవరణ రద్దు చేసి 1/ 70

సాంకేతిక లోపంతో నిలిచిన వందేభారత్

- రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ప్రత్యామ్నాయ రైలు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నం - సికింద్రాబాద్ (20833) వందే భారత్ రైలు సాంకేతికలోపం కారణంగా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం 5:40 గంటలకు విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరాల్సిన ఈ రైలులో ఎనిమిది ఎసి కోచ్‌లలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. 01833 నెంబర్ ప్రత్యామ్నాయ ప్రత్యేక రైలు ఉదయం 7:40 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరింది. వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్‌తో పాటు ఎడిఆర్‌ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, పలువురు సీనియర్ అధికారులు స్టేషన్‌లోని ఏర్పాట్లను పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్టేషన్‌కు వచ్చిన డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పేదలకు టిడ్కో ఇళ్లు

- శంఖారావంలో నారా లోకేష్

ప్రజాశక్తి-కొత్తచెరువు (శ్రీ సత్యసాయి జిల్లా)

తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో పేదలకు టిడ్కో ఇళ్లను పంపిణీ చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు మూడు వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని తెలిపారు. శంఖారావం యాత్రలో భాగంగా శుక్రవారంనాడు ఆయన శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో పర్యటించారు. ముందుగా పుట్టపర్తిలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం కొత్తచెరువు, కదిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. టిడిపి- జనసేన ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతకు కియాను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుది అని తెలిపారు. జగన్ సిఎం కాగానే పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దు చేశారన్నారు. పెళ్లికానుకలు, పండుగ కానుకలు, స్కూల్ ఫీజురీయింబర్స్ మెంట్, డ్రిప్ ఇరిగేషన్ తదితర వంద సంక్షేమ పథకాలను జగన్ నిలిపివేశారని తెలిపారు. వైసిపి పాలనలో కరెంట్ ఛార్జీలన తొమ్మిది సార్లు పెరిగాయని, ఇంటి పన్ను, చెత్తపన్నులు, పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలను పెంచారని అన్నారు. 45 ఏళ్ల ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని చెప్పి అమలు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగికి ప్రతి నెలా రూ. సూపర్-6 ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుస్తామన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు బాబు సూపర్-6, బిసి డిక్లరేషన్ తదితర హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచేలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు బికె పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ పాల్గొన్నారు.

కొత్తచెరువులో ప్రసంగిస్తున్న లోకేష్

ఎన్‌హెచ్‌ఆర్‌సి వ్యాఖ్యలు బాధాకరం

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు దళితులపై సాగించిన అకృత్యాలు మానవ హక్కుల కిందకు రావని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) పేర్కొనడం బాధాకరమని కెవిపిఎస్ పేర్కొంది. రాష్ట్రంలోని అగ్రకుల తత్వాన్ని బలపర్చుతున్నట్లుగా ఉందని, వెంటనే ఆ వ్యాఖ్యలను ఎన్‌హెచ్‌ఆర్‌సి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కెపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో దళితులపై జరిగిన, జరుగుతున్న దారుణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ఎన్‌హెచ్‌ఆర్‌సిని కెవిపిఎస్ కలిసి రాష్ట్రంలో వైసిపి, టిడిపి పాలనలో దళితులపై జరిగిన ఘటనలను ఆ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని, ఈ సందర్భంలోనే ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడైన డ్రైవరు సుబ్రమణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ చేసిన అంశాన్ని, మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ఒక దళితునికి శిరోముండనం చేసిన ఘటనను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ అంశాలు మానవ హక్కుల ఉల్లంఘన కిందకు రావనే విధంగా ఎన్‌హెచ్‌ఆర్‌సి మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని మాల్యాద్రి పేర్కొన్నారు. జాతీయ క్రైమ్‌బ్యూరో నివేదిక ప్రకారం.. దేశంలో దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాల్లో గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్ తర్వాత స్థానంలో మన రాష్ట్రం ఉందని అన్నారు.

గాజాకు సంఘీభావంగా యెమెన్‌లో భారీ ర్యాలీ

గాజాలో మహిళలకూ గౌరవంగా జీవించే హక్కు ఉంది

- పాలస్తీనా కార్మిక సంఘం నేత

గాజాసిటీ: గాజాలో మహిళలకు గౌరవంగా జీవించే హక్కు ఉందని, పాలస్తీనా కార్మిక సంఘం నేత అసిహా హుమ్డా పేర్కొన్నారు. వీడియో లింక్ ద్వారా లండన్‌లో జరిగిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడుతూ, గాజాలో ఇజ్రాయిల్ సైన్యం విచక్షణా రహితంగా జరుపుతున్న బాంబు దాడుల్లో ఇప్పటికే 30 వేల మందికి పైగా మరణించారు. ఇంకా అనేక వేల మంది ఇతర దేశాలకు శరణార్థులుగా వలసబాట పట్టారు. వారిలో 60,000 మంది గర్భిణీ స్త్రీలు ప్రసవానికి సిద్ధంగా ఉన్నారు.

గాజాలో మౌలిక సదుపాయాలు , సేవలు, విద్యుత్, రోడ్లు , వ్యవసాయ భూములతో సహా అన్ని వనరులను ఇజ్రాయిల్ దురాక్రమణదారులు నాశనం చేయడమో, నియంత్రించడమో చేస్తున్నారని ఆమె తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వద్ధులు అన్న విచక్షణ కూడా లేకుండా ఇజ్రాయిల్ యథేచ్ఛగా హత్యాకాండ సాగిస్తోందని అన్నారు..ప్రపంచంలో మరే తల్లి ఎదుర్కోనన్ని కష్టాలు పాలస్తీనా తల్లి నేడు ఎదుర్కొంటోందని ఆమె చెప్పారుగాజా నుండి ఇజ్రాయెల్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పౌరులందరికీ మానవతా సహాయం కోసం తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఆమె కోరారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేస్ రిలేషన్స్‌కి చెందిన సోఫియా సిద్ధిఖీ మాట్లాడుతూ, ముస్లిం వ్యతిరేక జాత్యహంకారం స్త్రీ ద్వేషంతో కూడుకున్నదని అన్నారు.

పెట్రోల్ పోసుకుంటున్న మత్స్యకారులు

మత్స్యకారుల ఆందోళన ఉద్రిక్తం

- బోటు దహనం చేసి నిరసన
- 'అరబిందో' పైపులైను తొలగించాలని డిమాండ్

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి (కాకినాడ జిల్లా)

పరిశ్రమలో వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు వేసిన పైపులైన్లను తొలగించాలని కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం కొనపాపపేటలో మత్స్యకారులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. బోటును దహనం చేసి వారు నిరసన తెలిపారు. మరికొంతమంది పెట్రోల్ పోసుకుని ఆందోళనకు దిగారు. తొండంగి మండలంలో ఏర్పాటు చేసిన అరబిందో ఫార్మా పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు పైపులైన్లు వేశారు. వీటి వల్ల మత్స్యసంపదకు నష్టం వాటిల్లుతుందని, తాము ఉపాధి కోల్పోతున్నామని వెంటనే వీటిని తొలగించాలని ఈ నెల ఆరు నుంచి కొనపాపపేటలో శాంతియుతంగా నిర్వహిస్తున్న మత్స్యకారులు ధర్నా శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. అయినప్పటికీ అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోలేదు. దీంతో వారు ఆందోళనను ఉధృతం చేశారు.కొనపాపపేటలో వందలాదిమంది మత్స్యకారులు కాకినాడ-అద్దరిపేట రహదారిపై బైఠాయించారు. పైపులైన్లు తొలగించాలని, మత్స్యసంపదను కాపాడాలని, తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఇదే సమయంలో కొంతమంది మత్స్యకారులు ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. అనంతరం వారు బోటుకు నిప్పంటించారు. వీరి ఆందోళనతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను మళ్లించారు. శనివారము మళ్లీ కొనసాగిస్తామని మత్స్యకార నాయకులు తెలిపారు.

ఇప్పటికీ జైల్లో ఉన్నట్లే అనిపిస్తోంది !

- నిర్బంధంపై ప్రొఫెసర్ సాయిబాబా



న్యూఢిల్లీ : నిర్దోషిగా విడుదలైన తాను ఇంకా జైలు గదిలోనే ఉన్నట్లుగా అనిపిస్తోందని ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అన్నారు. మావోయిస్టులతో సంబంధాలు న్నాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బాంబే హైకోర్టు ఈ నెల 5న సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించగా..ఆయన ఈ నెల 7న నాగపూర్ సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. శుక్రవారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైలు నుంచి విడుదలైన తరువాత ఆసుపత్రికి వెళ్లాల్సివుందనని, కానీ ఆ లోపే మీడియాతో మాట్లాడి తన ఆవేధనను పంచుకోవాలని నిర్ణయించుకొని ఈ సమాశం ఏర్పాటు చేశామన్నారు. జైలులో తన ఏడేళ్ల కష్టాలను సాయిబాబా గుర్తు చేసుకున్నారు. అలాగే తన కుటుంబం అనుభవించిన కష్టాలపైనా మాట్లాడుతూ కళ్లనీళ్లు పెట్టుకున్నారు. 'నాపై తీవ్రవాద ముద్రవేశారు. నా కుటుంబాన్ని ఇబ్బందుల పాల్జేశారు' అని భావోద్వేగంతో ఏడేశ్చారు. 'నేను స్వేచ్ఛగా ఉన్నానని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. అపఖ్యాతి పాలైన నేను ఇప్పటికీ జైలు గదిలోనే ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది నాకు అగ్ని పరీక్ష వంటిది. రెండుసార్లు అగ్ని పరీక్ష ఎదుర్కొన్నా' అని ఆయన అన్నారు. ఈ కేసులో తన తరుపున పోరాడిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదులు ఏమీ ఆశించకుండా న్యాయాన్ని గెలిపించడానికి కృషి చేశారని కొనియాడారు. ఈ పోరాటంలో తనకు మద్దతు ఇచ్చినందుకు ఒక న్యాయవాది జైలుకు కూడా వెళ్లారని సాయిబాబు తెలిపారు. మరికొందరు పోలీసుల నుంచి బెదిరింపులను కూడా ఎదుర్కొవాల్సివచ్చిందన్నారు.

మేలో మళ్లీ స్పెక్ట్రం వేలం

న్యూఢిల్లీ : మరోమారు స్పెక్ట్రం వేలానికి టెలికం శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే మే 20 నుంచి ఎనిమిది బ్యాండ్‌ల కోసం స్పెక్ట్రం వేలం ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనే టెలికం కంపెనీల నుంచి దరఖాస్తులను అహ్వానించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం (డిఓటి) శుక్రవారం తెలిపింది. వచ్చే సోమవారం నుంచే దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది. ఇందుకు ఏప్రిల్ 22ను చివరి తేదీగా నిర్ణయించింది. ప్రాసెసింగ్ ఫీజు ధరను రూ.1లక్షగా నిర్ణయించింది.

11న కాంగ్రెస్ రెండో జాబితా

న్యూఢిల్లీ బ్యూరో :దేశవ్యాప్తంగా పలు స్థానాల్లో టికెట్ కోసం పోటీ తీవ్రంగా ఉన్నందున తొలి జాబితాలో చాలా మంది అభ్యర్థులకు చోటు కల్పించలేకపోయామని, అభ్యర్థులను ఖరారు చేసిన తర్వాత మిగిలిన స్థానాలతో ఈ నెల 11న రెండో జాబితా విడుదల చేయనున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. రెండో జాబితాలో తెలంగాణకు సంబంధించిన పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజ్ గిరి, చేవెళ్ల సీట్లకు అభ్యర్థుల పేర్లు ప్రకటించే అవకాశం ఉంది. కాగా... ఖమ్మం, నాగర్ కర్నూల్, భువనగిరి, సికింద్రాబాద్, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ నియోజక వర్గాలకు తుది జాబితాలో అభ్యర్థులను ప్రకటిస్తారని తెలిసింది. తెలంగాణ అభ్యర్థుల కసరత్తుపై ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడిపారు. కీలక నేతలతో పలుదఫాలుగా చర్చలు జరిపిన ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు బయల్దేరేలోగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా మున్షితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానంగా రెండో జాబితాలో ఉండబోయే అభ్యర్థుల పేర్లపైనే చర్చ సాగినట్లు తెలిసింది. రేవంత్ ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా ఆయన వాహనంలోనే దీపా మున్షి అక్కడ వరకూ వెళ్లి చర్చలు సాగించడం గమనార్హం. వీరితో నాగర్ కర్నూల్ సీటు ఆశిస్తున్న మల్లు రవి కూడా చర్చలు జరిపారు.

దక్షిణాది రాష్ట్రాలపైనే గురి

ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి సారించి అభ్యర్థుల ఎంపిక విషయంలో కసరత్తు చేసినట్లు తెలిసింది. ఉత్తరాదిన బలంగా ఉన్న బిజెపి, దక్షిణాదిలో ఆశించిన ఫలితాలను సాధించడంలో అనేక పర్యాయాలు విఫలమైంది. ఈ నేపథ్యంలో దక్షిణాదిలో బిజెపికి స్థానం లేకుండా చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. రాహుల్ పోటీ చేయనున్న కేరళలోనూ దృష్టి కేంద్రీకరించింది.

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది
CIN: U65923K12010PIC039179
రిజిష్టర్డు ఆఫీస్: IV/470A (OLD)W/ 638A (NEW), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093, మహారాష్ట్ర. **ఫోన్ నెంబర్.** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా ఋణగ్రహీతలు మరియు సహ-ఋణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. ఋణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] లోని సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	జోగి మల్లికార్జున రావు జోగి దుర్గా భవానీ లీగల్ శివయ్యబాబు పల్లి సుబ్బారావు **/NLAP0031000189/** విజయవాడ	ఆర్.ఎస్.నెం.176/1, డోర్ నెం.2/196, అసిస్ట్ నెం.396, బిసీ కాలనీ రేమల్లె, గ్రామ పంచాయతీ బాపులపాడు, రామాలయం, బాపులపాడు, పి.ఓ. రేమల్లె, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521110	21-12-2023 & Rs. 9,44,090/-	04-03-2024
2	పాశం శ్రీనివాసరావు పాశం ప్రసాదు పాశం వెంకటేశ్వరరావు **/NLAP0031002017/** విజయవాడ	ఆర్.ఎస్.నెం.201/3ఏ, డోర్ నెం.7/32, అసిస్ట్ నెం.1477, కో-ఆపరేటివ్ బ్యాంక్ రోడ్, వీరవనేనిగూడెం పంచాయతీ, గన్నవరం, సచివాలయం దగ్గర, గన్నవరం, పి.ఓ.వీరపనేనిగూడెం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521286	21-12-2023 & Rs. 7,29,917/-	04-03-2024

తేది: 9 మార్చ్, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇ-వేలం విక్రయ నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "పిహెచ్‌ఎఫ్ఎల్/ అసైనర్"గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న ఇఎఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-477 యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఈ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి చేరింది. మరియు సురక్షితమైన రుణదాతగా దాని హక్కులను వినియోగించుకుంటుంది.ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసీ చట్టం యొక్క 13(4) నిబంధనల క్రింద స్వాధీనం చేసుకోవడమైనది.
15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్, అకౌంట్ నంబరు మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	06.03.2024 నాటికి మొత్తం బకాయి ఐఎన్ఆర్	రిజర్వ్ ధర ఐఎన్ఆర్	ధరావత్తు (ఇఎమ్‌డి) ఐఎన్ఆర్ లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా విధానం
1	6600002157	1) శ్రీ.కిషన్ కాంత్ దత్ ("రుణగ్రహీత") 2) శ్రీమతి. రాజ్య లక్ష్మి మత్తి ("సహ-రుణగ్రహీత") 3. శ్రీ.మణిదత్త ("సహ-రుణగ్రహీత") 4. శ్రీ.శివ రామవరప్రసాద్ దత్త ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 477	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405135291, ICIC0000004	Rs. 1,24,47,293.27	Rs. 65,00,000/-	Rs. 6,50,000/-	27.03.2024 At 11:00AM	భౌతిక స్వాధీనత

తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణాజిల్లా, కనుమోలు ఎస్ఆర్ఓ, బాపులపాడు మండలం, పరికేడు గ్రామ పంచాయతీ, కనుమోలు గ్రామం, ఆర్.ఎస్.నం.495/2, 3 విస్తీర్ణం 542 చ.గ.లు. ఆర్‌సిసి రూఫ్ భవనంతో ప్లింత్ ఏరియా డో.నం.1572.78 చ.అ.లు. బేరింగ్ డో.నం.2-44 ఉన్న హద్దులు : తూర్పు : మచిలీపట్నం కల్లూరు రోడ్డు, దక్షిణం : ఉమ్మడి పాత్, పడమర : బి షెడ్యూల్ ఆస్తి 2వ అంశం, ఉత్తరం : ఉమ్మడి పాత్.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్వీజ్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నంబరు	18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటులో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : ముంబై
తేదీ: 06.03.2024
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction

సంపాదకీయం

జాప్యమెందుకు..?

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టమైన తీర్పునిచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ మూడు వారాల్లో (మార్చి 6 లోగా) ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఆదేశించినప్పటికీ ఎస్‌బిఐ అమలు చేయకుండా అందుకు మరో మూడు నెలలకు పైగా (జూన్ 30 వరకు) సమయం కావాలనడం కోర్టు తీర్పును ఉల్లంఘించడమే! ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమైనందున వాటి ద్వారా రాజకీయ పార్టీలు పొందినది ముమ్మాటికీ అక్రమ సొమ్ము. ఈ సమాచారాన్ని వెనువెంటనే ఇవ్వడం ఎస్‌బిఐ చట్టబద్ధ బాధ్యత. అందుకోసం ఇచ్చిన మూడు వారాల గడువు లోగా పూర్తి చేయడం మాని ఇంకా గడువు పెంచాలనడం న్యాయస్థానాన్ని, దేశ ప్రజలనూ మభ్యపుచ్చడానికేనన్నది సత్యదూరం కాదు. జూన్ 30కల్లా సమాచారమంతా అందచేస్తామనడం ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా వుండేందుకు పన్నాగమే! ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం, పత్రాలు దేశంలోని వివిధ ఎస్‌బిఐ శాఖలలో ఉన్నాయని, వీటన్నింటినీ డీకోడింగ్ చేయడం కష్టమైన పని అని, కొంత సమయం అవసరమవుతుందని ఎస్‌బిఐ కోర్టుకు తెలపడం ఆశ్చర్యకరం. ఎన్నికల బాండ్ల నిర్వహణ కోసం ఎస్‌బిఐకి ఇప్పటికే ఐటీ వ్యవస్థ కూడా ఉంది. తన సకల కార్యకలాపాలనూ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను మూడు వారాల్లో ఇవ్వలేకపోవడం నమ్మశక్యం కాదు. బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, త్వరగా తెలుసుకోవచ్చునంటూ 2019 మార్చి 15న కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌కు ఇప్పటి ఎస్‌బిఐ వైఖరి పూర్తి భిన్నమైనది. ఎన్నికల బాండ్లను తెచ్చిన ఏలినవారి ఒత్తిళ్ళ కారణంగానే ఎస్‌బిఐ ఇలా వ్యవహరిస్తోందన్నది జనవాక్యం. తమ రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ బ్యాంకులను ఉపయోగించుకోవడం గర్హనీయం.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించడంలో విఫలమైన భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ)పై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్), కామన్‌కాజ్ సంస్థలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాయి. ఎస్‌బిఐ దరఖాస్తుతో పాటే కోర్టు ధిక్కరణ పిటిషన్ కూడా ఈ నెల 11న విచారణకు వచ్చే అవకాశముంది. బాండ్ల వివరాలను మార్చి 13వ తేదీ లోగా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను కూడా ఆదేశించింది. ఈ ప్రక్రియ యావత్తూ సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందే పూర్తయితే ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముంటుంది. గడువు పొడిగించాలంటూ ఎస్‌బిఐ సమర్పించిన దరఖాస్తు దురుద్దేశపూరితంగా ఉన్నదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు విఘాతం కలిగించేందుకు ఆ బ్యాంక్ ప్రయత్నిస్తోందన్న ఎడిఆర్ వాదన సబబైనదే! రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు అందజేశారు, ఎంత మొత్తంలో ఇచ్చారు అనే సమాచారాన్ని తెలుసుకునే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని 19 (1) (ఎ) ప్రకారం ప్రజలకుంది. 2017-18 నుండి 2022-23 వరకు రూ.12,008 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను విక్రయించగా వీటిలో బిజెపికి రూ.6,564 కోట్లు (సుమారు 55%) అందాయి. రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలని మాజీ ఐఎస్ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరడం సముచితమైనది. బాధ్యతగల పౌర సమాజం ఈ రీతిలోనే స్పందించాలి. ఎన్నికల బాండ్లను తొలినుండీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సిపిఎం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు సరికదా వాటిని నిర్వహించడానికి చట్టరీత్యా అవసరమైన బ్యాంకు అకౌంట్ సైతం తెరవలేదు. సుప్రీం కోర్టులో బాండ్లకు వ్యతిరేకంగా కేసు దాఖలు చేసింది కూడా! ఏది ఏమైనా సార్వత్రిక ఎన్నికలకు ముందే సుప్రీం ఆదేశాల ప్రకారం ఎస్‌బిఐ ఆ వివరాలన్నిటినీ సమర్పించేలా ప్రజలనుండి ఒత్తిడి రావాలి. దామాషా ప్రాతినిధ్య ఎన్నికలు, రాజకీయ పార్టీలకు ప్రభుత్వమే నిధులు సమకూర్చడం, పారదర్శకత పెంపు వంటి ఎన్నికల సంస్కరణల కోసం ప్రజా ఉద్యమం సాగాలి. తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలి. లేకపోతే జమిలి ఎన్నికలు, ఆ తరువాత అధ్యక్ష తరహా పాలన వంటి వినాశకర విధానాలను పరివార్ శక్తులు ముందుకు తెస్తాయి. అప్రమత్తతే దేశానికి రక్ష!

మహనీయుల మాట

ఒక దేశం అనేకానేక కుటుంబాల సమాహారం.
ఇంట్లో న్యాయం, సమానత్వం
పాటించకుండా... అవి ప్రజా జీవితంలో
మాత్రం ఉండాలని ఆశించలేం.
ఇంట్లో అణచివేతకు పాల్పడే పురుషుడు...
వీధి లోకి, చట్టసభల లోకి, న్యాయస్థానాల
లోకి వచ్చే సరికి హఠాత్తుగా మారిపోయి
సాధువు కాలేడు.

-సుబ్రమణ్య భారతి,
సంఘసంస్కర్త.

జనవాక్యం

ఊబకాయ బాల భారతం

ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా ప్రజలు ఊబకాయ సమస్యల వలలో చిక్కారని, ప్రతి 8 మందిలో ఒక్కరు లావెక్కారని అర్థం అవుతున్నది. నాడు బక్కచిక్కిన బాల భారతం నేడు లావెక్కిన బాల భారతంగా అవతరిస్తుండడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. గత రెండు దశాబ్దాలుగా 2003-23 మధ్య నిర్వహించిన 21 అధ్యయనాల విశ్లేషణలను బట్టి భారత చిన్నారులు (3-18 ఏళ్ల వయస్సు) అధిక బరువు, స్థూలకాయ సమస్యలతో (ఛైల్డ్‌హుడ్ ఒబెసిటీ) బాధ పడుతున్నారని, 2030 నాటికి ప్రపంచ స్థూలకాయ పిల్లల్లో 11 శాతం వరకు భారతీయ బాలలే ఉంటారని తెలుస్తున్నది. భారత్‌లోని స్థూలకాయ పిల్లల్లో అధికంగా బాలురు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల పిల్లలతో పోల్చితే ప్రైవేట్ పాఠశాలల పిల్లలు అధికంగా లావెక్కుతున్నారని తెలుస్తున్నది.

'ది లాన్సెట్' జర్నల్ ప్రచురించిన తాజా పరిశోధన వ్యాసం ప్రకారం భారత దేశ 5-19 ఏళ్ల బాలలు/టీన్స్ జనాభా 2022లో 12.5 మిలియన్లకు పెరిగిందని (7.3 మిలియన్ల బాలలు, 5.2 మిలియన్ల బాలికలు), 1990లో 0.4 మిలియన్ల వరకు మాత్రమే పెరిగారని తెలుస్తున్నది. 1990తో పోల్చితో 2022లో ఊబకాయ సమస్య నాలుగు రెట్లు వేగంగా పెరిగిందని తెలుస్తున్నది. 2022లో ప్రపంచవ్యాప్తంగా 159 మిలియన్ల బాలలు/టీన్స్ (65 మిలియన్ల బాలికలు 94 మిలియన్ల బాలురు), 879 మిలియన్ల పెద్దలు ఒబెసిటీ ఉచ్చులో పడ్డారని పేర్కొంది. 2022లో 44 మిలియన్ల మహిళలు, 26 మిలియన్ల పురుషులు లావెక్కారని తెలుస్తున్నది.

భారత దేశంలో ఒకవైపు పోషకాహారలోపం, మరగుజ్జు సమస్య (స్టంటింగ్), తక్కువ బరువు ఉండడం (వేస్టింగ్), సూక్ష్మ పోషకాల లోపం వెంటాడుతుండగా మరోవైపు అధిక/మధ్య ఆదాయ కుటుంబాలకు చెందిన పిల్లలు అధిక బరువు లేదా స్థూలకాయ రుగ్మతతో బాధ పడుతున్నారని తెలుస్తున్నది. గ్రామీణ బాలలతో పోల్చితే పట్టణాలకు చెందిన పిల్లలు స్థూలకాయులుగా ఎదుగుతున్నారని స్పష్టం అవుతున్నది. ఢిల్లీ నగర పాఠశాలల బాలల్లో 22.8 శాతం, మహారాష్ట్ర విద్యార్థినీ విద్యార్థుల్లో 13.6 శాతం స్థూలకాయులు ఉన్నట్లు తెలుస్తున్నది. మెట్రో నగరాల పిల్లలు అధికంగా లావెక్కుతున్నారని, వివిధ రాష్ట్రాల బాలలు 3 నుంచి 23 శాతం వరకు బరువెక్కుతున్నట్లు తేలింది. ప్రతి రోజు 2 గంటల కన్న అధిక సమయం టీవీ చూసే అలవాటు ఉన్న పిల్లలు అధిక బరువు సమస్యలతో సతమతం అవుతున్నారని విశ్లేషించారు.

శీతల పానీయాలు, జంక్‌ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్, బేకరీఫుడ్స్, అధికంగా పండ్ల రసాలు తాగడం, మితిమీరిన తీపి పదార్థాలు తీసుకోవడం, పొటాటో లాంటి గడ్డలను పరిమితంగా తీసుకోవడం, మాంసాహారం తగ్గించడం, ప్యాకేజ్ ఫుడ్స్ లాగించడం, ఫ్రై చేసిన ఆహారాన్ని మితిమీరి తినడం లాంటి అసాధారణ అలవాట్లతో శారీరక బరువు పెరగడం లాంటి కారణాలతో ఒబేసిటీ రుగ్మతగా మారడం జరుగుతుంది. స్థూలకాయ సమస్యల ఫలితంగా అధిక బీపీ, టైప్-2 డయాబెటిస్, అధిక కొలెస్టరాల్, ఆర్థోపెడిక్ అనారోగ్యాలు, కాలేయ వ్యాధులు, ఆస్తమా, హృదయ సంబంధ అనారోగ్యాలు, పునరుత్పత్తి సమస్యలు, నిద్రలేమి సమస్యలు, జెనెటిక్ సమస్యలు, పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, మానసిక రుగ్మతలు లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. స్థూలకాయ సమస్యలను ఎదుర్కో వడానికి వైద్యుల సూచనల మేరకు తక్కువ క్యాలరీల పీచు పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, జీవనశైలిని మార్చుకోవడం ,అవుట్‌డోర్ క్రీడలు ఆడడం లాంటి దినచర్యలు అధిక బరువును/కొవ్వును కరిగిస్తాయి.

డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
సెల్ : 9949700037

పరమత ద్వేషం రాజ్యాంగ విలువలకు విరుద్ధం

విశ్లేషణ



రామ్ పునియానీ

> కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందూ రాజ్య స్థాపనకు సంబంధించిన ఎజెండాను అది రెట్టింపు వేగంతో కొనసాగిస్తున్నది. మతపరమైన అంశాలు, రామ మందిరం, ఆవు-గొడ్డు మాంసం, లవ్ జీహాద్ ఇంకా ఇతర సమస్యల్ని తీవ్రతరం చేయడం ద్వారా బిజెపి ఎన్నికల రణరంగంలోకి దూకుతోంది. బిజెపి, ఎన్నికల్లో తన బలాన్ని పెంచుకోవడంలో మత హింస ప్రధానమైన అంశంగా పని చేస్తున్నది. ఆ హింస కూడా 'మైనార్టీలను ద్వేషించండి' అనే ప్రాతిపదికన జరుగుతున్న ప్రచారంతో నిర్మితమైనది. ద్వేషాన్ని సృష్టించడానికి వారికి అనుకూలమైన యంత్రాంగాలు ఉన్నాయి. అవి-శాఖలు, పాఠశాలలు, గోడీ మీడియా, సోషల్ మీడియా, ఐటీ సెల్స్...మొదలైనవి. రాష్ట్రాల్లో, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పుడు శిక్షార్హమైన నేరంగా పరిగణించబడే ద్వేషపూరిత ప్రసంగాలను మరింత ఉత్సాహంగా ఉపయోగిస్తారు.

గడచిన దశాబ్ద కాలంగా భారతదేశాన్ని హిందూ జాతీయవాద బిజెపి పాలిస్తున్నది. హిందూ రాష్ట్ర స్థాపన లక్ష్యం కలిగిన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' సంతతికి చెందినదే బిజెపి. ఆర్‌ఎస్‌ఎస్‌కు వందల అనుబంధ సంస్థలు, లక్షల వాలంటీర్లు (స్వయం సేవకులు), వేల సంఖ్యలో ప్రచారక్‌లుగా పిలువబడే సీనియర్ కార్యకర్తలు వున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందూ రాజ్య స్థాపనకు సంబంధించిన ఎజెండాను అది రెట్టింపు వేగంతో కొనసాగిస్తున్నది. మతపరమైన అంశాలు, రామ మందిరం, ఆవు-గొడ్డు మాంసం, లవ్ జీహాద్ ఇంకా ఇతర సమస్యల్ని తీవ్రతరం చేయడం ద్వారా బిజెపి ఎన్నికల రణరంగంలోకి దూకుతోంది. బిజెపి, ఎన్నికల్లో తన బలాన్ని పెంచుకోవడంలో మత హింస ప్రధానమైన అంశంగా పని చేస్తున్నది. ఆ హింస కూడా 'మైనార్టీలను ద్వేషించండి' అనే ప్రాతిపదికన జరుగుతున్న ప్రచారంతో నిర్మితమైనది. ద్వేషాన్ని సృష్టించడానికి వారికి అనుకూలమైన యంత్రాంగాలు ఉన్నాయి. అవి-శాఖలు, పాఠశాలలు, గోడీ మీడియా, సోషల్ మీడియా, ఐటీ సెల్స్...మొదలైనవి. రాష్ట్రాల్లో, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పుడు శిక్షార్హమైన నేరంగా పరిగణించబడే ద్వేషపూరిత ప్రసంగాలను మరింత ఉత్సాహంగా ఉపయోగిస్తారు. ఈ ద్వేషపూరిత ప్రసంగాల్లో తేలియాడే వారికి శిక్ష మినహాయింపు ఆనందాన్ని ఆస్వాదించడం ఎలాగో బాగా తెలుసు.

భారతదేశంలో మతపరమైన మైనార్టీలకు వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించి వాషింగ్టన్ డిసి ఆధారిత గ్రూప్ 'ఇండియా హేట్ ల్యాబ్' విడుదల చేసిన తాజా నివేదికలో ఇదంతా ధ్రువీకరించబడింది. 'భారతదేశంలో ద్వేష పూరిత ప్రసంగాల సంఘటనలు' శీర్షికతో ఈ నివేదిక వెలువడింది. 2023 మొదటి అర్ధ సంవత్సరంలో 255 సంఘటనలు జరుగగా, రెండవ అర్ధ సంవత్సరంలో ఆ సంఖ్య 413కు పెరిగిందని నివేదిక చెప్తోంది. అంటే 63 శాతం పెరుగుదల.

నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం, మొత్తం 498 సంఘటనల్లో 75 శాతం సంఘటనలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో (బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పాలన), ఢిల్లీ (ఇక్కడ పోలీస్ వ్యవస్థ, పబ్లిక్ ఆర్డర్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుంది)లోనే చోటుచేసుకున్నాయి. వాటిలో 36 శాతం (239) సంఘటనలు ముస్లింలకు వ్యతిరేకంగా ఇచ్చిన హింసాత్మక పిలుపుల్లో భాగంగా జరిగాయి. 63 శాతం (420) సంఘటనలు లవ్ జీహాద్, ల్యాండ్ జీహాద్, జనాభా జీహాద్‌ల పిలుపుల్లో భాగంగా జరిగాయి. దాదాపు 25 శాతం (169) సంఘటనలు ప్రార్థనా స్థలాల్లో ముస్లింలను లక్ష్యం చేస్తూ, వారికి వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగాయి.

ఇప్పటికే ఈ సంఘటనల ఫలితాలు ఎలా వుంటాయో అందరికీ తెలిసినదే. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ కూల్చివేతల్ని అదనంగా ఉపయోగించిన విషయం మనకు ఇంకా గుర్తే. ఇలాంటి చర్యలన్నీ ముస్లింల ఆస్తుల్ని ధ్వంసం చేయడానికి చేపట్టారు. అక్కడక్కడ మసీదు కూల్చివేతలు వారికి పెద్ద లెక్కలోని విషయం కాదు! ప్రేరేపిత పాలనా యంత్రాంగం చూపించే పక్షపాతం నిత్యకృత్యంగా మారింది. ముస్లిం సమాజంపై పడుతున్న ప్రభావం, అభద్రతా భావాన్ని, వెలివేతను పెంచుతుంది. ద్వేషపూరిత గోడలు పగటిపూట బలోపేతం అవుతున్నాయి. కాషాయబృందంతో శ్రీమహావిష్ణువుకు పునర్జన్మగా పిలువబడుతున్న ప్రధాన మంత్రి... వారి బట్టలు, శంషాన్-కబ్రస్థాన్, గులాబీ విప్లవం లాంటి వాటితో వారిని గుర్తించవచ్చని...కొన్ని చిన్న సూచనలు చేసినప్పుడు, ద్వేషపూరిత ప్రసంగాల సంకేతాలు పైస్థాయి నుంచే మొదలవుతాయి.

ఇది, పార్లమెంటులో చాలా స్పష్టంగా కనిపించింది. దనీష్ అలీకి వ్యతిరేకంగా రమేష్ బిధూరీ చాలా దారుణమైన దూషణలకు దిగాడు. అలీని 'ముల్లా', 'తీవ్రవాది', 'జాతి వ్యతిరేకి', 'తార్పుడు గాడు', 'కత్వా' (ముస్లింలకు వ్యతిరేకమైన కళంకం) అన్నాడు. దీనికి ప్రతిఫలంగా బిధూరీకి అదనపు బాధ్యతలతో కూడిన ఉన్నత పదవిని కట్టబెట్టారు. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ కలయికలో శ్రేణీగత వ్యవస్థ పైకి వెళ్లే మార్గం ద్వేషపూరిత ప్రసంగమేనని ఇది స్పష్టం చేసింది. బిధూరీ మళ్ళీ ఇదే విధంగా సభలో వ్యవహరిస్తే, ఆయనపై చర్యను తీసు కుంటామని లోక్‌సభ స్పీకర్ అనడం ద్వారా ఆయన బిధూరీని ఏమీ అనకుండా వదిలివేశాడు.

నేరం మోపబడిన వారు ఎలాంటి కఠినమైన శిక్షలు పడకుండానే తప్పించుకుంటున్నారు. హల్ద్వానీ మసీదు సమస్య కూడా క్షేత్ర స్థాయిలో ప్రశాంతతను భగ్నం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నిష్పక్షపాతంగా ఉండే మీడియా బలంగా లేకపోవడం చాలా దారుణమైన విషయం.

ప్రస్తుతం చోటు చేసుకుంటున్న ఘటనలు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా హింసాత్మక చర్యలకు దారితీయడంతో పాటు, నెమ్మదిగా ఇస్లామోఫోబియాను తీవ్రం చేస్తాయి. హోంవర్క్ చేయనటువంటి ఒక ముస్లిం విద్యార్థిని, క్లాస్‌లో విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరితో చెంప దెబ్బ కొట్టాలని తృప్త త్యాగి అనే టీచర్ చెప్పడం మనకు తెలిసిన విషయమే. మంజులా దేవి అనే మరొక ఉపాధ్యాయురాలు, ఒక చిన్న సమస్యపై వాదులాడుకుంటున్న ఇద్దరు ముస్లిం విద్యార్థులతో "ఇది మీ దేశం కాదు" అని చెప్పారు. కొంతమంది ప్రయాణీకులు ఉపశమనం పొందడానికి, కొంతమంది ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి బస్సును ఆపినందుకు మోహన్ యాదవ్ అనే బస్సు కండక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించడం మనం చూశాం.

ద్వేషపూరిత ప్రసంగాలను మన సమాజానికి శాపంగా గుర్తించారు మన నాయకులు. ఒక ముస్లిం చేతిలో స్వామి సహజానంద హత్య చేయబడిన తరువాత ఈ సమస్యను గాంధీ సరిగానే గుర్తించాడు. ద్వేషపూరిత భావాల్ని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే పత్రికలను బహిష్కరించడం ద్వారా పరస్పర ద్వేషభావాన్ని, అపకీర్తిని ప్రక్షాళన చేసుకోవాలని పిలుపునిస్తూ "యంగ్ ఇండియా" పత్రికలో రాశాడాయన. ఇక్కడ గాంధీ, ఆ సమయంలో వార్తాపత్రికలు పోషిస్తున్న ప్రతికూలమైన పాత్ర గురించి మాట్లాడుతున్నాడు. తరువాత కాలంలో గాంధీజీ హత్య తర్వాత కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన లేఖలో, ఆర్‌ఎస్‌ఎస్ ప్రత్యక్షంగా ద్వేషభావాన్ని వ్యాప్తి చేస్తున్నదని ఆరోపిస్తూ...వారి ప్రసంగాలన్నీ మతపరమైన విషంతో నిండిపోయాయనీ, హిందువుల రక్షణ కోసం హిందువుల్ని ప్రేరేపించి విషాన్ని వ్యాపింప చేయాల్సిన అవసరం లేదనీ, ఆ గరళం ఫలితంగానే మన దేశం ఎంతో విలువైన గాంధీజీ జీవితాన్ని త్యాగం చేయాల్సి వచ్చిందని-ఆయన పేర్కొన్నాడు.

రోజులు గడిచిపోతున్నాయి. అదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ద్వేషాన్ని సృష్టించే యంత్రాంగాలను తయారుచేస్తున్నది. తన సొంత స్వయంసేవకుల విస్తృతమైన సైన్యంతో సహా ప్రచారక్‌లు, పాఠశాలల నెట్‌వర్క్, మీడియాలోని ఒక పెద్ద విభాగం అధికారంలో ఉన్న వారికి లొంగిపోయి, ద్వేష భావాన్ని తీవ్రతరం చేయడానికి వారి పలుకుబడిని యథేచ్ఛగా ఉపయోగించుకుంటున్నది. ఈ యంత్రాంగాలు చేసిన ప్రచారాన్నే తృప్త త్యాగీ, మంజులా దేవీలు పిల్లల దాకా తీసుకెళ్ళారు. మిశ్రమ పాఠశాలల్లో ముస్లిం పిల్లలకు పరిస్థితులు చాలా క్లిష్టంగా మారుతున్నాయి.

నేడు, ఇతరులను ద్వేషించడమనేది మన రాజ్యాంగంలో పేర్కొన్న సౌభ్రాతృత్వ విలువకు విరుద్ధమైనది. ఇది, గాంధీజీ ఆచరించిన హిందూ మతం యొక్క నైతిక విలువల సహనానికి కూడా వ్యతిరేకం. ఇది, "వసుధైవ కుటుంబం" (ప్రపంచం ఒక కుటుంబం) అనే వేద వచనంపై అత్యంత దూకుడుగా చేస్తున్న దాడి కూడా. ఇది మతపరమైన మైనార్టీల్ని భయపెట్టడమే కాకుండా, మన రాజ్యాంగ విలువలపై కూడా దాడికి పూను కుంటున్నది. ఈ ద్వేషపూరిత ప్రసంగాన్ని ఎదుర్కోవాలంటే... వసుధైవ కుటుంబం, భారత రాజ్యాంగ సౌభ్రాతృత్వాలు, ఇంతకు ముందు కంటే కూడా ఇప్పుడు వాటి అవసరం ఎక్కువగా వుంది.

('ద వైర్' సౌజన్యంతో)

/వ్యాసకర్త బయోమెడికల్ ఇంజినీరింగ్ విశ్రాంత ఆచార్యుడు/

స్కీమ్ వర్కర్ల వేతన పోరాటాలు - ప్రభుత్వాల విధానాలు

వ్యాఖ్య

పి.అజయ కుమార్

> వీరు చేసిన కృషికి అవార్డులిస్తున్నారు. వీరిపై పొగడ్తలు కురిపిస్తున్నారు. వీరి త్యాగాలను మెచ్చుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశాలను ప్రపంచ ఆరోగ్య నాయకులుగా పేర్కొంది. అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న పనిని ప్రపంచ బ్యాంకు సైతం మెచ్చుకుంది. అయినప్పటికీ స్కీమ్ కార్మికులకు పనికి తగిన పరిహారాన్ని చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నాయి. తమ శాఖల్లోని పర్మినెంట్ ఉద్యోగులతో సమానమైన కాలానికి పని చేస్తున్నప్పటికీ వారికిస్తున్న వేతనాలు ఇప్పటికీ గొర్రె తోక బెత్తెడు లాగానే ఉన్నాయి. ఈ పథకాలకు వేటికీ కూడా చట్టపరమైన మద్దతు లేదు. కేవలం ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వం ఈ పథకాలను నిర్వహిస్తున్నది. ఇస్తున్నది గౌరవ వేతనం కాబట్టి, మీరు గౌరవ వేతన కార్మికులు కాబట్టి మిమ్మల్ని కార్మికులుగా గుర్తించబోమని, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు తాము కల్పించాల్సిన అవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాదిస్తున్నాయి.

గౌరవ వేతనం పేరుతో స్కీమ్ కార్మికుల శ్రమకు తగిన ఫలితం ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ చేస్తున్నాయి. స్కీమ్‌లలో పనిచేస్తున్న వారు అనేక రకాలుగా ఉన్నారు. వీరిలో ప్రత్యేకించి గౌరవ వేతనం మీద పనిచేస్తున్న కార్మికులు అందరి కంటే ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మన రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సి.హెచ్.డబ్ల్యు), మధ్యాహ్న భోజనం, విఓఎ, ఆర్పీలు వీరిలో ప్రధానమైనవారు. ఈ తరగతులకు చెందినవారు రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మంది ఉన్నారు.

గౌరవ వేతన కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేర్చి వారికి అవసరమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అంగన్‌వాడీలు గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహారం అందిస్తారు. ప్రాథమిక విద్యకు ముందస్తుగా ఉండే విద్యను పిల్లలకు అందిస్తారు. ఆటలు, పాటలు నేర్పిస్తారు. మహిళలు, పిల్లల సమగ్రాభివృద్ధికి ఐసిడిఎస్ పథకంలో వీరు పనిచేస్తారు. ఆశాలు ఆరోగ్య పరిరక్షణకు వెన్నెముకగా నిలుస్తున్నారు. అనేక రకాల కర్తవ్యాలను వీరు నిర్వహిస్తారు. బాలింతలకు సంరక్షణ అందించడం, వ్యాధి నిరోధక టీకాలను వేయడంలో, సంస్థాగత ప్రసూతి జరగడంలో, గర్భనిరోధక విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వ్యాక్సినేషన్ సర్వేలు తదితర పనులు చేస్తారు.

మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తూ ఈ పాఠశాలల్లో డ్రాపవుట్ రేట్లను తగ్గించి హాజరును పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా పథకాన్ని మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పేదరిక నిర్మూలన కోసం మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేయడం, వాటి సమావేశాలను కాలానుగుణంగా నడపడంలో, బ్యాంకుల లావాదేవీలను నిర్వహించడంలో, అకౌంట్లను నిర్వహించడంలో, గ్రామ సంఘాలు, పట్టణాల్లోని ఫెడరేషన్ల అకౌంట్లను ఆడిట్ చేయడంలో గ్రామాల్లో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, పట్టణాల్లో రిసోర్స్ పర్సన్లు తమ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు చేసిన కృషికి అవార్డులిస్తున్నారు. వీరిపై పొగడ్తలు కురిపిస్తున్నారు. వీరి త్యాగాలను మెచ్చుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశాలను ప్రపంచ ఆరోగ్య నాయకులుగా పేర్కొంది. అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న పనిని ప్రపంచ బ్యాంకు సైతం మెచ్చుకుంది.

అయినప్పటికీ స్కీమ్ కార్మికులకు పనికి తగిన పరిహారాన్ని చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నాయి. తమ తమ శాఖల్లోని పర్మినెంట్ ఉద్యోగులతో సమానమైన కాలానికి పని చేస్తున్నప్పటికీ వారికిస్తున్న వేతనాలు ఇప్పటికీ గొర్రె తోక బెత్తెడు లాగానే ఉన్నాయి. ఈ పథకాలకు వేటికీ కూడా చట్టపరమైన మద్దతు లేదు. కేవలం ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వం ఈ పథకాలను నిర్వహిస్తున్నది. ఇస్తున్నది గౌరవ వేతనం కాబట్టి, మీరు గౌరవ వేతన కార్మికులు కాబట్టి మిమ్మల్ని కార్మికులుగా గుర్తించబోమని, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు తాము కల్పించాల్సిన అవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. గౌరవ వేతన కార్మికులు కాబట్టి వారికి ఎటువంటి కార్మిక చట్టాలూ వర్తించడం లేదు. గుజరాత్‌లో రిటైరైన అంగన్‌వాడీలు సుప్రీంకోర్టు తలుపు తట్టి తమకు గ్రాట్యూటీకి అర్హత ఉందని, తమకు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వారు గ్రాట్యూటీకి అర్హులని, వారికి గ్రాట్యూటీ ఇవ్వాలని తీర్పు చెప్పింది. గ్రాట్యూటీ అనేది కార్మిక చట్టాల్లో ఒకటిగా ఉన్న గ్రాట్యూటీ చట్టానికి సంబంధించినది. తీర్పులో కోర్టు వ్యాఖ్యానాల ప్రకారం అంగన్‌వాడీలకు ఇచ్చినది గౌరవ వేతనం కాదని, అది వేతనమే నని, గుజరాత్ ప్రభుత్వానికి-అంగన్‌వాడీలకు మధ్య ఉన్నది యజమాని-కార్మిక సంబంధమేనని, వారిని నియమించింది, ఉద్యోగ విరమణ వయసు, పని గంటలు, ఇతర విధివిధానాలు రూపొందించింది గుజరాత్ ప్రభుత్వమేనని తీర్పు చెప్పింది. అందువలన గ్రాట్యూటీ చెల్లించాల్సిందే అన్నది. ఈ ప్రకారంగా చూసినప్పుడు గుజరాత్ అంగన్‌వాడీల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వాఖ్యానాలు గౌరవ వేతన కార్మికులుగా ఉన్న స్కీమ్ వర్కర్లందరికీ నూటికి నూరు పాళ్ల వర్తిస్తాయి.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చూసినా, 45, 46వ భారత కార్మిక మహాసభల (ప్రభుత్వాలు, కార్మిక సంఘాలు, యాజమాన్య సంఘాల త్రైపాక్షిక సంస్థ) సిఫార్సుల ప్రకారం చూసినా కేంద్ర ప్రభుత్వానికి స్కీముల్లో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇఎస్‌ఐ ఇతర బెనిఫిట్లన్నింటినీ అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. వీరు పని చేసే ఐసిడిఎస్, జాతీయ గ్రామీణ-పట్టణ ఆరోగ్య మిషన్, ప్రధాన మంత్రి పోషణ్, జాతీయ గ్రామీణ-పట్టణ జీవనోపాధుల మిషన్ తదితరాలను ప్రత్యేక శాఖలుగా చేసి వీరిని వాటి ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలి.

వేతనాల పెంపు కోసం స్కీమ్ వర్కర్లు పదే పదే కొన్ని దశాబ్దాల నుండి ఆందోళనలు చేస్తున్నారు. ఫలితంగా కొద్దో గొప్పో వేతనాలు పెరుగుతున్నప్పటికీ ఇప్పటికీ వారి వేతనాలు రూ.11,500, రూ.10 వేలు, రూ.7 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలకు మించి రావడం లేదు. పైగా ఆందోళనలు చేసినప్పుడల్లా ప్రభుత్వాలు వారిపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నాయి. అవార్డులిస్తున్న ప్రభుత్వాలు వారిపై ఎఫ్‌ఐఆర్ లు పెడుతున్నాయి. వీరిలో అత్యధిక మందికి వస్తున్న కొద్దిపాటి వేతనాలే జీవనాధారం. ఇటువంటి స్థితిలో కూడా ప్రభుత్వాలు వారి పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నాయి. వారి ఉద్యమాలను అణచివేస్తున్నాయి.

కేంద్రంలో ఇప్పటి వరకూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు, వాటి నాయకత్వంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు మాత్రమే అత్యధిక కాలం పాలించాయి. రాష్ట్రంలో ఉమ్మడిగానూ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత కూడా ఇప్పటి వరకు పాలించినవి కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి పార్టీలు మాత్రమే. కేంద్రంలోని కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఇతర చిరు కార్మికుల లాగానే స్కీమ్ వర్కర్ల మీద కూడా కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబించాయి. ముఖ్యంగా అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనాలు రూ. 11,500, రూ.7 వేలలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇస్తున్న వాటా కేవలం వర్కర్లకు రూ. 2,700, మినీలకు రూ. 2,100, హెల్పర్లకు రూ. 1,350, ఆశాలకు ఇస్తున్న రూ. 10 వేలలో కేంద్రం ఇస్తున్నది రూ. 2 వేలు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్న రూ. 3 వేలలో రూ. 600 మాత్రమే. సి.హెచ్.డబ్ల్యు, విఓఎ, ఆర్పీలకు వారు చేస్తున్న పథకాలకు వస్తున్న నిధుల నుండే వేతనాలు ఇస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ఈ పథకాలలో తన వాటాను 90 శాతం నుండి 60 శాతానికి ఏకపక్షంగా తగ్గించుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని నియమించే ఏజెన్సీలుగా ఉన్నాయి కాబట్టి వారి వేతనాల బాధ్యత వాటిపైనే ఉంటుంది. అందునా రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు పనులు చేయించుకుంటున్నాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వంతో పోట్లాడి నిధులను పెంచుకుంటారా? లేదా తామే ఇస్తారా? అనేది రాష్ట్ర ప్రభుత్వాలు తేల్చుకోవాలి. అందుకనే ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వాలపైనే కార్మికులు పోరాడాల్సి వస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లలో పనిచేసే ఉద్యోగులకుగానీ, ఈ ప్రభుత్వాల సంబంధిత ఉద్యోగాలు చేస్తున్నటువంటి స్కీమ్ వర్కర్లకు గానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ల నుండి పథకాల అమలుకు సంబంధించిన నిధులతో పాటు స్కీమ్ కార్మికుల వేతనాలను కూడా సమకూర్చాలి. బడ్జెట్ నుండి అంటే వసూలైన పన్నుల నుండే చెల్లించాలి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో స్కీమ్ వర్కర్లు చేస్తున్న పని భవిష్యత్తులో పెట్టుబడిదారుల వద్ద పని చేసేందుకు అవసరమైన కార్మికులను తయారు చేయడానికి, వారిని బతికించడానికి అవసరమైన పనులు చేయడానికి ఉపయోగపడుతుంది. అటువంటప్పుడు అత్యధిక ధనికుల వద్ద రాజ్యాంగం ప్రకారం అత్యధికంగా పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై, ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వంపై ఉంటుంది. అలా చేయకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలపై పన్నులు తగ్గించి సామాన్యులపై భారాలను మోపింది. ఈ విధానం వలన పథకాలకు అవసరమైన నిధులుగానీ, వర్కర్ల వేతనాలుగానీ పెరగడం లేదు. ఒక పక్కన వేతనాల పెరుగుదల కోసం పోరాడుతూనే పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఇతర కార్మికవర్గంతో కలిసి స్కీమ్ వర్కర్లు పోరాడకపోతే న్యాయమైన కోర్కెలు సాధించుకోవడం కష్ట సాధ్యమవుతుంది. గొర్రె కసాయివాడినే నమ్ముతుంది. నమ్మకంగా తల వంచుకుని వాని వెంటనే నడుస్తుంది. మళ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏ ప్రభుత్వాలైతే ఇంతకు ముందు గుర్రాలతో తొక్కించాయో, ఇప్పుడు తమపై ఎస్మాను విధించాయో వాటికే మరలా ఓటు వేస్తే వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదు. తమకు అండగా నిలబడుతున్న కార్మికవర్గ ప్రతినిధులను గెలిపిస్తేనే భవిష్యత్తు పోరాటాలు మరింత బలపడతాయని స్కీమ్ కార్మికులు గుర్తించాలి.

/ వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు/

గ్యాస్ ధర తగ్గింపు.. ఎన్నికల జిమ్మిక్కే

- ప్రతిపక్షాల విమర్శ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వంట గ్యాస్ ధర తగ్గించడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ జిమ్మిక్కుల్లో భాగమని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. బిజెపి తెలివైన పార్టీ అని, వారు రూ.395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ.100 తగ్గించినట్లు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ ఎద్దేవా చేశారు. గ్యాస్ ధర తగ్గింపు ఒక 'జుమ్లా' అని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌సిపి నాయకులు సుప్రియా సూలే మాట్లాడుతూ ఎన్నికల వేళ వంట గ్యాస్ ధర తగ్గించడం పట్ల ఆశ్చర్యం లేదన్నారు. ఇలాంటి జిమ్మిక్కులు చేయడం బిజెపికి కొత్తేమీ కాదన్నారు. తొమ్మిదేళ్లుగా ఇంధన ధరలు పెంచుతూ వచ్చినప్పుడు మహిళ కష్టాలు మోడీ సర్కార్‌కు గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. ఐదారు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ జిమ్మిక్కులను ప్రజలు స్వాగతించరని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు.

బహిరంగ వేలం ప్రకటన

కమాండెంట్ 53వ బెటాలియన్ కలికిరి మండలం అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 01.03.2024 సోమవారం ఉదయం 10.00 గంటలకు ఇనుము, అల్యూమినియం, పాత టెంట్లు, పాత ప్లాస్టిక్ వస్తువులు, మోటారు విడిభాగములు, పాత యూనిఫామ్ దుస్తులు, IT పరికరాలు Burned Oil మొదలైనవి. వేలం వేయుటకు నిశ్చయించబడినవి. వేలం పాటలో పాల్గొను అభ్యర్థులు అందరూ రూపాయలు 500.00 డిమాండ్, డి.డి. Commandant 53rd BN ITBP, Kalikiri లేదా నగదు రూపంలో వేలం పాటకు ముందు చెల్లించవలెను. అత్యధిక ధర పలికిన అభ్యర్థులకు వేలంపాట ముగిసిన తరువాత అన్ని వస్తూవులు మూల్యం with Sales Tax చెల్లించిన తరువాత ఇవ్వబడును. దిగువన సంతకం చేసిన వారు ఎటువంటి కారణం చూపకుండా పై వేలం పాటను ఎప్పుడైనా అంగీకరించవచ్చు లేదా రద్దు కూడా చేయవచ్చు.

Commandant
53rd BN ITB Police Palem,
Pathegada, Kalikiri

CBC-19112/11/0160/2324

ADITYA BIRLA CAPITAL
రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రేయాన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: 3వ అంతస్తు, 40-1-52సి, కెబిసిఎల్ బిల్డింగ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, బెంజ్ సర్కిల్ దగ్గర, ఎంజిరోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

అనుబంధం-4
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) చూడండి)

ఏదైతే, క్రింది సంతకందారు **దిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ 60 రోజుల్లోగా నోటీసు పేర్కొన్న మొత్తం చెల్లించు/రియలైజేషన్ తేది వరకుడిమాండ్ నోటీసు తేది నుండి తదుపరివడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా **15.12.2023** నాటికి **రూ.95,19,713.38/- (రూపాయలు తొంభైఐదులక్షల పందొమ్మిది వేల ఏడువందల పదమూడు&ముప్పైఎనిమిది పైసలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/శ్రీ.**శ్రీమన్నా రాయణ తిరుక్కోవల్లూరి, శ్రీమతి టి.శిరిష & మెసర్స్ శ్రీరికాన్ ఇంజనీర్స్** వారిని కోరుతూ **20.12.2023**నాటి **డిమాండ్ నోటీసును** జారీచేశారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని వివరించిన ఆస్తిని **7 మార్చ్, 2024**న లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏదేని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించు/ రియలైజేషన్ తేది వరకుడిమాండ్ నోటీసు తేది నుండి తదుపరివడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా **రూ.95,19,713.38/- (రూపాయలు తొంభైఐదులక్షల పందొమ్మిది వేల ఏడువందల పదమూడు& ముప్పైఎనిమిది పైసలు మాత్రమే)**వరియు దానిపై వడ్డీను చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 నియమాల ప్రకారం రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క వివరణ

"ది షెడ్యూల్" డోర్‌నెం.40-9-23, ఫ్లాట్ నెం.27, పాత మున్సిపల్ వార్డ్ నెం.28సి, రివైజ్డ్ వార్డ్ నెం.41, ఆర్.ఎస్.నెం.25/1, 25/2, 25/3, 25/4, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమటసబ్-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లాలోని 1200చ.అ.ల ప్లింత్‌ఏరియా, ఉమ్మడి ఏరియా 300చ.అ.లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100చ.అ.లతో శంకరసాయి సుధ రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్‌నెం.జిఎఫ్-1గల అందులోని ఫ్లాట్‌తోసహా సైట్ యొక్క 420చ.గ.ల (351.16చ.మీ.ల) పూర్తి విస్తీర్ణంలో 58చ.గ.లు (48.49చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని భాగంతో ఆస్తి యొక్క మొత్తంభాగం. సరిహద్దులు: సైట్ సరిహద్దులు: తూర్పు: కె.పద్మజ ఫ్లాట్ నెం.34, దక్షిణం: ఫ్లాట్ నెం.26 యు.వి.శరవేశ్వరరావు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, ఉత్తరం:మున్సిపల్ కార్పొరేషన్ రోడ్. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కారిడార్ మరియుమెట్లు, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టుస్కై, ఉత్తరం: ఒపెన్‌టు స్కై.

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
అధీకృత అధికారి,
9742849675

తేది: 07-03-2024, ప్రదేశం: విజయవాడ
LAN:**ABFLVJWLAP0000136621.**

వెబ్ సమాచారం ఖతం

- ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన పేజీలు, లింక్‌లు కనబడని వైనం
- వెబ్‌సైట్ నుంచి తొలగించిన ఎస్‌బిఐ
- చర్చనీయాంశంగా మారిన తాజా పరిణామం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎలక్టోరల్ బాండ్లపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తున్నది. వీటి ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాలకు సంబంధించిన వివరాలను మార్చి 6 లోగా పొందుపర్చాలని సర్వోన్నత న్యాయస్థానం ఎస్‌బిఐని ఇప్పటికే ఆదేశించింది. అయితే, జూన్ 30 వరకు గడువును కోరుతూ ఎస్బీఐ.. సుప్రీంకోర్టులో దరఖాస్తును దాఖలు చేసింది. ఇలాంటి తరుణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఎస్బీఐ.. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన పత్రాలను తన వెబ్‌సైట్ నుంచి తొలగించింది. ఎస్‌బిఐ చేసిన ఈ పని ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 'ఆపరేటింగ్ గైడ్‌లైన్స్ ఫర్ డోనర్స్', 'ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూ)' అనే పేరుతో ఉన్న లింక్‌లు, వెబ్‌పేజీలు ఇప్పుడు ఎస్‌బిఐ వెబ్‌సైట్‌లో కనబడటం లేదు. 'ఆపరేటింగ్ గైడ్‌లైన్స్ ఫర్ డోనర్స్' అనే పత్రానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ 2018, జనవరి 2న విడుదలైంది. ఎలక్టోరల్ బాండ్‌ను ఎవరు కొనగలరు, ఎంత డినామినేషన్‌లలో ఇవి అందుబాటులో ఉంటాయి, బాండ్‌ల కొనుగోలుకు అవసరమైన పత్రాలు ఏమిటి, ఎలా కొనుగోలు చేయాలి (నెఫ్ట్, ఆన్‌లైన్ లావాదేవీల, మొదలైనవాటి ద్వారా), బాండ్లను అమ్మే అధీకృత ఎస్‌బిఐ బ్రాంచ్‌లు ఏవి అనేది సమాచారం ఇందులో ఉంటుంది. కేవైసీ అవసరాలు, బాండ్ల కొనుగోలుకు సిటిజెన్‌షిప్ ప్రూఫ్ వంటి ఇతర వివరాలు ఎఫ్ఏక్యూ పేజీలో ఉంటాయి. కాగా, వెబ్‌సైట్ నుంచి వీటి తొలగింపునకు సంబంధించిన సమాచారాన్ని సీనియర్ జర్నలిస్ట్ నితిన్ సేథీ, మరొక సోషల్ మీడియా వినియోగదారు 'ఎక్స్' వేదికగా బహిర్గతపర్చారు.

ఎస్‌బిఐ తాజా విడతలో ఇప్పటి వరకు రూ.16,518.11 కోట్ల విలువ చేసే ఎలక్టోరల్ బాండ్లను అమ్మినట్టు సమాచారం. కాగా, ఒక ఆంగ్ల వార్త సంస్థ కథనం ప్రకారం.. ఎస్‌బిఐ మోడీ ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రిత్వ శాఖకు కీలకమైన సమాచారమందించింది. అయితే, సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల సంఘానికి అందించటం కోసం ఎస్‌బిఐ మరో నాలుగు నెలల గడువును కోరుతుండటం గమనార్హం. షెడ్యూల్ ప్రకారం.. జూన్ లోపే ఎన్నికలు జరిగే అవకాశముంటుందనీ, ఆ లోగా ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం బహిర్గతమైతే అధిక విరాళాలు అందుకున్న బిజెపికి పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బహుశా, 'బలమైన శక్తుల' ప్రోద్బలంతోనే ఎస్బీఐ గడువును జూన్ 30 వరకు కోరి ఉండవచ్చని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

చెక్‌లో మళ్లీ రోడ్డెక్కిన రైతులు

ప్రేగ్: యూరోపియన్ యూనియన్ విధానాలకు వ్యతిరేకంగా చెక్ రిపబ్లిక్ రైతులు మరోసారి రోడ్డెక్కారు. రాజధాని ప్రేగ్‌లో శుక్రవారం ట్రాక్టర్ల పరేడ్ నిర్వహించారు. వందలాది ట్రాక్టర్లు , ఇతర వాహనాలతో రాజధాని వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. దీంతో ప్రజా రవాణా స్తంభించిపోయింది. నిరసన నిర్వాహకులలో ఒకరైన చెక్ అగ్రికల్చరల్ అసోసియేషన్ అధిపతి మార్టిన్ పైచా మాట్లాడుతూ, ప్రేగ్‌లో ట్రాఫిక్‌ను నిరోధించడం మా లక్ష్యం కాదు, వ్యవసాయంలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే మా ఉద్దేశం అని ఆయన అన్నారు. నెల రోజుల క్రితం ఒకసారి ఇదే తరహాలో నిరసన చేపట్టారు.చౌక దిగుమతులు, పర్యావరణ నిబంధనలు వంటి సమస్యలపై వారు తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. యూరప్ అంతటా రైతు ఉద్యమాలు హోరెత్తుతున్నాయి.

అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్న మహిళ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు. నారీశక్తిని సంబరంగా జరుపుకునే సందర్భం ఇది. మహిళలు సాధించిన పురోగతి ఆధారంగానే.. సమాజ ప్రగతిని కొలవగలం. క్రీడల నుంచి సైన్స్ వరకూ భారతీయ మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. దేశం గర్వించేలా చేస్తున్నారు. యువతుల మార్గంలోని అడ్డంకుల్ని తొలగించడానికి మనం కలిసి పని చేద్దాం.' అని ఆమె పోస్టులో పేర్కొన్నారు.

కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

- ఈ ఏడాదిలో ఇది ఆరవది

జైపూర్ :జెఇఇ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కేంద్రమైన రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. జెఇఇ పరీక్షకు సిద్ధమవుతున్న బీహారీ విద్యార్థి శుక్రవారం శవమై కనిపించాడు. ఈ ఏడాది కోటాలో ఇది ఆరో ఆత్మహత్య.విద్యార్థి గదిలో దొరికిన సూసైడ్ నోట్ ను బట్టి ఇది ఆత్మహత్యగా భావిస్తున్నారు. 'క్షమించండి నాన్న, నేను చేయలేను. జేఈఈలో ఉత్తీర్ణత సాధించడం నాకు సాధ్యం కాదు' అని విద్యార్థి ఆ నోట్‌లో పేర్కొన్నాడు. జనవరి 29, ఫిబ్రవరి 19న నిర్వహించిన పరీక్షలను అతడు రాయలేదని పోలీసులు తెలిపారు.

IKF FINANCE
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంకు ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474633.

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) మరియు 8(6)కు నియమలను చూడండి)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6)కు నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి, పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు మిగతా బకాయిలను రాబట్టుట కొరకు ఇ-వేలంలో **"ఎక్కడ ఏది", "ఎలా ఉన్నది అక్కడనే" మరియు "అది అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది మరియు సమయం అనునవి క్రింద ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారుల పేరు: (1) శ్రీ.మహమ్మద్ ఉస్మాన్, తండ్రి. మౌలాన, నివాసం: డో.నం.29-28-1/22, కోవెలముడివారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520 002.
మొత్తం బకాయి : రూ.18,31,28,588/- (పద్దెనిమిది కోట్ల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు డబ్ల్యూ.ఇ.ఎఫ్.08.03.2024
స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మకం/భౌతికం) : భౌతిక స్వాధీనత

ఆస్తి వివరణ

ఎ-షెడ్యూల్ : అన్నీ ఫ్లాట్లకు కామన్ : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, భవానీపురం, ఆర్.ఎస్.నం.63, ప్లాట్ నం.లు. 1,2 మరియు 3 మొత్తం సైట్ విస్తీర్ణం : 880-224 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 40.0 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం : శింగవరపు తులసీధరరావు ఆస్తి, పడమర : నాయుడు సత్యం మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : రవీంద్రబాబు ఆస్తి.
పై సరిహద్దుల సైట్ 880-224 చ.గ.లు. అవిభక్త విస్తీర్ణంతో ఉమ్మడి హక్కుల సైట్ కొలత 29.00 చ.గ.లు. సైట్ కూడా.

అంశం నం.1 : బి-షెడ్యూల్ : 'ఎ' షెడ్యూల్ సైట్ తో ఉన్న, 'లక్కీ టవర్స్' పేరు తో అపార్టుమెంట్ల కాంప్లెక్స్ నిర్మాణం, 1వ అంతస్తు, ఫ్లాట్ ఎఫ్.ఎఫ్.నం.103, ఉన్న సరిహద్దులు : తూర్పు : ఎఫ్.ఎఫ్-101 ద్వారా కామన్ పాసేజ్, దక్షిణం : ఫ్లాట్ నం.ఎఫ్.ఎఫ్-104, పడమర : ఎఫ్.ఎఫ్-105 ద్వారా కామన్ పాసేజ్, ఉత్తరం : కామన్ పాసేజ్, ఓపెన్ టు స్కై. సరిహద్దుల పరిధిలో ఉన్న 630.00 చ.అ.లు. ప్లింత్ ఏరియా ఆర్‌సిసి ఫ్లాట్ 120.00 (ప్లింత్ ఏరియా) తో బాల్కనీ 100.00 చ.అ.లు. కామన్ ఏరియా విస్తీర్ణం 20.00 చ.గ.లు. స్కూటర్ పార్కింగ్ సైట్ తో ఫర్నీచర్ మరియు ఫిట్టింగులు మొదలైనవి., ఫర్నీషింగ్స్ లెట్రిన్, బాత్రూము, మెట్లకేస్, డ్రైనేజి కనెక్షన్, కామన్ ఏరియా, కామన్ సౌకర్యాలు, ఉమ్మడి పాసేజులు, బోరు, మోటారు, ఓవర్ హెడ్ ట్యాంక్ మొదలైనవి కలిగి ఉన్న హక్కులతో ఇతర నివాసితులు-యజమానులు, విజయవాడ అర్బన్, ఎస్ఆర్ఓ ఫైల్ పై తేది : 30.07.2014న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.8740/2014 ద్వారా కవర్ చేయబడిన కరెస్పాండింగ్ డో.నం.76-1-157, కుదించబడిన ఎ మరియు బి షెడ్యూల్ ఆస్తులతో అన్నీ సౌలభ్య హక్కులు.

అంశం నం.2 : బి-షెడ్యూల్ : 'ఎ' షెడ్యూల్ సైట్ తో ఉన్న "లక్కీ టవర్స్" పేరుతో నిర్మించబడిన అపార్టుమెంటు కాంప్లెక్స్, 4వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్.ఓ.ఎఫ్.నం.404 ఉన్న హద్దులు : తూర్పు : ఎఫ్.ఓ.ఎఫ్-402 ద్వారా కామన్ పాసేజ్, దక్షిణం : బాల్కానీ ద్వారా ఫ్లాట్ నం.ఎఫ్.ఓ.ఎఫ్.404, ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నం.ఎఫ్.ఓ.ఎఫ్-406 బాల్కానీ, ఉత్తరం : ఫ్లాట్ నం.ఎఫ్.ఓ.ఎఫ్.-403
పై సరిహద్దులలో ఉన్న 660.00 చ.అ.లు. ప్లింత్ ఏరియా ఆర్‌సిసి ఫ్లాట్, 120.00 (ప్లింత్ ఏరియా) తో బాల్కానీ 100.00 చ.అ.లు. కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ సైట్ విస్తీర్ణం 20.00 చ.గ.లు. తో ఫర్నీచర్ మరియు ఫిట్టింగులు మొదలైనవి. ఫర్నీషింగ్ లెట్రిన్, బాత్రూము, మెట్లకేస్, డ్రైనేజి కనెక్షన్, కామన్ ఏరియా, కామన్ సౌకర్యాలు, ఉమ్మడి పాసేజ్‌లు, బోరు, మోటారు, ఓవర్ హెడ్ ట్యాంక్ మొదలైనవి., ఉమ్మడి హక్కులు కలిగి ఉన్న ఇతర నిర్వాసితులు-యజమానులు, విజయవాడ అర్బన్, ఎస్ఆర్ఓ యొక్క ఫైల్ పై తేది : 31.07.2014న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.8749/2014 ద్వారా కవర్‌చేయబడిన కరెస్పాండింగ్ డో.నం.76-1-157 కుదించబడిన ఎ మరియు బి షెడ్యూల్ ఆస్తులతో ఉన్న అన్నీ సౌలభ్య హక్కులు.

రిజర్వు ధర: అంశం నం.1 : రూ.22,00,000/-; అంశం నం.2 : రూ.22,00,000/-
ధరావత్తు (ఇఎండి): అంశం నం.1 : రూ.2,20,000/- అంశం నం.2 : రూ.2,20,000/-

బిడ్ పెంపుదల: రూ.25,000/- ; ఇఎమ్‌డి డిపాజిట్ : 26-03-2024న లేదా అంతకు ముందు
వేలం తేది & సమయం: 27-03-2024, సమయం: అంశం నం.1 : ఉ.11.00గం.లు నుండి 11.30గం.లు వరకు
అంశం నం.2 : మ.12.00 గం. నుండి 12.30 గం. వరకు

డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు (ఇఎండి) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను: **ఖాతా నం: 11520200015059, ఐఎఫ్‌ఎస్‌సి: ఎఫ్‌డిఆర్‌ఎల్ 0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002, నం.ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా).**

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలించు తేది: శ్రీ డి.శ్రీనివాసరావు, మొబైల్ నం.9866509585, తేది: 18.03.2024 నుండి 23.03.2024 వరకు ఏదేని పనిదినమున ఉ.11.00గం.ల నుండి సా.4.00గం.ల మధ్య. అమ్మకం యొక్క వివరణాత్మక నియమలు & నిబంధనల కొరకు, దయచేసి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఇవ్వబడిన లింకు **http://auctions@ikffinapp.com** ను పరిశీలించండి.

తేది: 08.03.2024, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

equitas Small Finance Bank
ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు-600 002

స్వాధీనతా ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)
(స్థిరాస్తి)

ఏదైతే, క్రింది సంతకందారు ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఒక ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ యొక్క అధీకృత అధికారిగా, ది కంపెనీల చట్టం, 1956 క్రింద మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్-2 (20) భావంతో మరియు బ్యాంకింగ్ కంపెనీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 క్రింద సెక్షన్ 5(సి) భావంలో దీని రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, ఫేజ్-2, స్పెన్సర్ ప్లాజా, 769, అన్నాశాలై, చెన్నై-600 002 మరియు బ్రాంచి ఆఫీసులు భారతదేశంలో వివిధ ప్రదేశాలలో ఉండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు లను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా ఒప్పందం(లు) ప్రకారం తగిన వడ్డీ, పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలును తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

1. శ్రీ ఆదిత్య స్పైసెస్, శ్రీ బాచు శ్రీనివాస రెడ్డి, శ్రీమతి బాచు లీలావతి, శ్రీమతి బాచు పుణ్యవతి, శ్రీ లంక రాఘవ రెడ్డి, శ్రీ చల్లా శివ నాగి రెడ్డి. డిమాండ్ నోటీసు తేది: 20.12.2023. బకాయి మొత్తాలు: 16.12.2023 నాటిరి రూ. 61,07,867/- (రూపాయలు అరవై లక్షల ఏడు వేల ఎనిమిది వందల అరవై ఏడు మాత్రమే).

2. ఎస్‌పి ఈడిబుల్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ బాచు శ్రీనివాస రెడ్డి, శ్రీమతి బాచు లీలావతి, శ్రీమతి బాచు పుణ్యవతి, శ్రీ లంక రాఘవ రెడ్డి, శ్రీ చల్లా శివ నాగి రెడ్డి. డిమాండ్ నోటీసు తేది: 20.12.2023. బకాయి మొత్తాలు: 16.12.2023 నాటిరి రూ. 61,84,436/- (రూపాయలు అరవై లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఆరు మాత్రమే).

3. శ్రీ ఆదిత్య ట్రేడర్స్, శ్రీ బాచు శ్రీనివాస రెడ్డి, శ్రీమతి బాచు లీలావతి, శ్రీమతి బాచు పుణ్యవతి, శ్రీ లంక రాఘవ రెడ్డి, శ్రీ కొండా శ్రీనివాస రెడ్డి, శ్రీ చల్లా శివ నాగి రెడ్డి. డిమాండ్ నోటీసు తేది: 20.12.2023. బకాయి మొత్తాలు: 16.12.2023 నాటిరి రూ. 5,48,04,970/- (రూపాయలు ఐదు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై మాత్రమే).

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనంచేసుకున్నారు.**

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరుపుట అనునది, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలును మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క షెడ్యూలు

సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ, ఆస్తి 1: శ్రీ చల్లా శివ నాగిరెడ్డిచే స్వంతమైన నివాసిత ఆస్తి. ఐటెం నం.1 (గిఫ్ట్ డీడ్ నం.840/2005): అంకిరెడ్డిపాలెం గ్రామం, చల్లావారిపాలెం గ్రామపంచాయతి ఏరియా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522005 వద్దగల అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణాలతో 148చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్‌లో డోర్ నం.867 గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: ఇమడబాతిని వెంకట సుబ్బయ్య ఆస్తి, దక్షిణం: బజార్, పడమర: మునగ తిరుపతయ్య & ఇతరుల ఆస్తి, ఉత్తరం: చల్లా నాగి రెడ్డి ఆస్తి. **ఐటెం నం. 2 (గిఫ్ట్ డీడ్ నం.179/1995):** అంకిరెడ్డిపాలెం గ్రామం, చల్లావారిపాలెం గ్రామపంచాయతి ఏరియా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522005 వద్దగల అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణాలతో 307 1/2 చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్‌లో డోర్ నం.867 గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: బి. నాగ వర్ధన్ కుమార్ ఆస్తి, దక్షిణం: బి. వీరా రెడ్డి ఆస్తి, పడమర: మునగ తిరుపతయ్య & ఇతరుల ఆస్తి, ఉత్తరం: 15అ.ల వెడల్పు బజార్. **ఆస్తి-2: మరణించిన శ్రీ బాచు దశరథరామి రెడ్డిచే స్వంతమైన నివాసిత ఆస్తి (ప్రస్తుతం శ్రీమతి బాచు లీలావతి & శ్రీ బాచు శ్రీనివాస రెడ్డిచే స్వంతమైనది), షెడ్యూలు-ఎ: (సేల్ డీడ్ నం.6858/1983):** అన్ని ప్రస్తుత మరియు తదుపరి సూపర్ స్ట్రక్చర్‌తో 214చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్, నల్లపాడు గ్రామం, నల్లపాడు గ్రామపంచాయతి ఏరియా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522 005 వద్దగల రెవెన్యూ వార్డు నం.53, బ్లాక్ నం.2, డోర్ నం.418, నల్లపాడు గ్రామం, పాత డోర్ నం.1-72, కొత్త డోర్ నం.117-8-496 గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **ఐటెం నం.1 (సైటు యొక్క 90 1/2చ.గ.ల విస్తీర్ణంతో ఆస్తి): సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: ఐటెం నం.2 ఆస్తి, దక్షిణం: డి. చలమా రెడ్డి& ఇతరుల ఆస్తి, పడమర: టి. కాశిం రెడ్డి& ఇతరుల ఆస్తి, ఉత్తరం: టి. గోవింద రెడ్డి ఆస్తి. **ఐటెం నం.2 (సైటు యొక్క 36చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి): సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: ఐటెం నం.3 యొక్క ఆస్తి, దక్షిణం: డి. చలమారెడ్డి ఆస్తి, పడమర: ఐటెం నం.2 యొక్క ఆస్తి, ఉత్తరం: బి. దశరథ రామి రెడ్డి ఆస్తి. **ఐటెం నం.3 (సైటు యొక్క 225చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి) సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: ఐటెం నం.4 యొక్క ఆస్తి, దక్షిణం: డి. చలమా రెడ్డి ఆస్తి, పడమర: ఐటెం నం.2 యొక్క ఆస్తి, ఉత్తరం: బి. దశరథ రామి రెడ్డి ఆస్తి. **ఐటెం నం.4 (సైటు యొక్క 65 3/4 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి) సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: బజార్, దక్షిణం: డి. చలమా రెడ్డి ఆస్తి, పడమర: ఐటెం నం.3 యొక్క ఆస్తి, ఉత్తరం: బి. దాశరథ రామిరెడ్డి ఆస్తి. **షెడ్యూలు-బి: (సేల్ డీడ్ నం.2127/1977):** అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ సూపర్ నిర్మాణాలతో 151చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్‌తో నల్లపాడు గ్రామపంచాయతి ఏరియా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా వద్ద నల్లపాడు గ్రామం, డోర్ నం.418 వద్దగల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: బజార్, దక్షిణం: డి. రాఘవమ్మ ఆస్తి, పడమర: టి. గోవింద రెడ్డి ఆస్తి, ఉత్తరం: డి. కొండారెడ్డి ఆస్తి, తిరిగి తూర్పు: డి. కొండా రెడ్డి ఆస్తి, తిరిగి ఉత్తరం: డి. కొండారెడ్డి ఆస్తి, షెడ్యూలు ఎ+బి యొక్క పూర్తి విస్తీర్ణం= 365.25చ.గ.లు, దానిలో ఆర్‌సిసి భవనముతోపాటు నివాసిత ఆస్తి. **ఆస్తి-3: శ్రీబాచు శ్రీనివాస రెడ్డిచే స్వంతమైన నివాసిత ఫ్లాట్ (సేల్ డీడ్ నం.4918/2014):** అన్ని ప్రస్తుత మరియు తదుపరి సూపర్ నిర్మాణాలతో పూర్తి విస్తీర్ణం 356 చ.గ.లకుగాను 44.5చ.గ.ల విడదీయలేని ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 1152చ.అ.ల నిర్మాణ ఏరియాతో విస్తీర్ణం, బృందావన్ గార్డెన్స్, నల్లపాడు గ్రామం, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522006 వద్దగల డోర్ నం.18, నల్లపాడు గ్రామం, టి.ఎస్.నం.1717/2, 1719/2, బ్లాక్ నం.21, వార్డు నం.18 లో "శ్రీ బాలాజీ రెసిడెన్సీ", రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.302గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. (డోర్ నం.3-20-10). **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: గోగినేని ధనుంజయ రావుకు చెందిన ఆస్తి, దక్షిణం: మొక్కపాటి రామయ్యకు చెందిన ఆస్తి, పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కందుల వేంకటేశ్వర రెడ్డికు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల్లో 356చ.గ.ల విస్తీర్ణం. **44.5చ.గ.ల విడదీయలేని& సూచించలేని (ఉమ్మడి& కార్ పార్కింగ్ ఏరియాతోసహా)భాగంతో రెండవ అంతస్తులో 1152చ.అ.ల నిర్మాణ ఏరియాతో సైటు ఫ్లాట్ నం.302 యొక్క నాలుగు మూలలు:** తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై. **ఆస్తి 4: శ్రీ లంక రాఘవ రెడ్డిచే స్వంతమైన నివాసిత ఆస్తి:** (డోర్ నం.2-14-159 దగ్గర) దానిపై అన్ని ప్రస్తుత మరియు తదుపరి సూపర్ నిర్మాణాలతో 5331/3చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్, గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం వద్దగల డోర్ నం.199/1, నల్లపాడు గ్రామంతో నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** తూర్పు: 33అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33అ.ల వెడల్పు రోడ్డు, పడమర: శాఖమూరి రాఘవ రావు ఆస్తి, ఉత్తరం: బయ్యా భవాని ఆస్తి, **ఆస్తి-5 శ్రీ బాచు శ్రీనివాస రెడ్డిచే స్వంతమైన నివాసిత ఆస్తి (సేల్ డీడ్ పత్రం నం.2869/2021) షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురవూరు గ్రామపంచాయతి ఏరియా, కొప్పురువూరు గ్రామంలో గల ఆస్తి యొక్క మొత్తం భాగం- డోర్ నం.26, ఎక.3.18సెంట్లు, డోర్ నం.27, ఎక.2.55సెంట్లు, డోర్ నం.28/1, ఎక.0.66,1/2 సెంట్లు, డోర్ నం.30/1, ఎక.4.90సెంట్లు, ఈ పూర్తి నాలుగు నంబర్లలో ఒక సింగిల్ పీస్ ల్యాండ్ విస్తీర్ణం ఎక.11.29.1/2సెంట్లు మరియు డోర్ నం.26, ఎక.1.06సెంట్లు, వి.జి.టి.ఎం. ఉడా ఫైల్ నం.ఇ2/120/2014, ఎల్.పి.నం.19/2014/జిఎన్‌టి ప్లాన్ ప్రకారం పూర్తి ఎక.12.35.1/2సెంట్లు, ఫ్లాట్ నం.61, విస్తీర్ణం 550చ.గ.లు, ఫ్లాట్ నం.62 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.63 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.64 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.77, విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.78 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.79 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.80 విస్తీర్ణం 600చ.గ.లు, పూర్తి విస్తీర్ణం 2530చ.గ.ల సైటు దేనిలో నైతే "క్యాపిటల్ స్క్వైర్" "ఎ-బ్లాక్"యొక్క నిర్మాణములో సైటు. సరిహద్దులు: **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: 40అ.ల వెడల్పు రోడ్డు, 115'-0", దక్షిణం: ఫ్లాట్ నం.లు76,65,115'0"కు సంబంధించిన సైటు, తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, 198'-0", పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు, 198'-0", ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 2530చ.గ.లు లేదా 2115.33చ.మీ.లు సైటు మరియు దీని ఈజిమెంట్& అప్పుటెనన్సెస్‌తోపాటు, ఏదైతే, అన్ని ప్రస్తుత మరియు తదుపరి నిర్మాణాలతోసహా. **షెడ్యూలు-బి:** సైటు యొక్క పై పేర్కొన్న వాటా కొరకు ఏదైతే నిర్మించిన (ప్లింత్& ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా) 1250చ.అ.ల పూర్తి విస్తీర్ణంతో "క్యాపిటల్ స్క్వైర్""ఎ-బ్లాక్" యొక్క నాల్గవ అంతస్తులో గల ఒక అసంపూర్తి రెండు బెడ్‌రూముల ఫ్లాట్ నం.505తోపాటు 2530చ.గ.లు (లేదా) 2115.33చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో 44చ.గ.లు లేదా 36.78చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించలేని భాగం. సరిహద్దులు: (ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ నం.1134308001845 మరియు డిపాజిట్, ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్, మొ॥నవి) **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: లిఫ్టు& ఒపెన్ టు స్కై; దక్షిణం: ఒపెన్ టు స్కై; తూర్పు: ఒపెన్ టు స్కై; పడమర: ఉమ్మడి కారిడార్; ఈ సరిహద్దులతో ఒక సెమి-ఫినిష్డ్ ఫ్లాట్ నం.505, నాల్గవ అంతస్తులో ఉన్న అనగా., అన్ని ప్రస్తుత & భవిష్యత్ నిర్మాణాలతో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా ఈజిమెంట్స్, అప్పుర్టెనన్సెస్ హక్కులతోసహా అన్ని ఉమ్మడి హక్కులుతోపాటు సదరు "క్యాపిటల్ స్క్వైర్" "ఎ-బ్లాక్" అపార్టుమెంట్ కాంప్లెక్స్ యొక్క పై స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తులు. **ఆస్తి-6 శ్రీమతి బాచు పుణ్యవతిచే స్వంతమైన నివాసిత ఆస్తి (సేల్ డీడ్ పత్రం నం.2872/2021): షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురవూరు గ్రామపంచాయతి ఏరియా, కొప్పురవూరు గ్రామం, డాక్యుమెంట్ నం.26, ఎక.3.18సెంట్లు, డాక్యుమెంట్ నం.27, ఎక.2.55సెంట్లు, డాక్యుమెంట్ నం.28/1, ఎక.0.66.1/2సెంట్లు, డాక్యుమెంట్ నం.30/1, ఎక.4.90సెంట్లు, పూర్తి నాలుగు నంబర్లలో సింగిల్ పీస్ ల్యాండ్ విస్తీర్ణం ఎక.11.29.1/2సెంట్లు మరియు డాక్యుమెంట్ నం.26, ఎక.1.06సెంట్లు, వి.జి.టి.ఎం.ఉడా ఫైల్ నం.ఇ2/120/2014, ఎల్.పి.నం.19/2014/జిఎన్‌టి ప్లాన్ ప్రకారం పూర్తిగా ఎక.12.35.1/2సెంట్లులో, ఫ్లాట్ నం.65 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.66 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.67 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.68 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.69 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.70 విస్తీర్ణం 210.83చ.గ.లు, ఫ్లాట్ నం.71 విస్తీర్ణం 253.33చ.గ.లు, ప్లాట్ నం.72 విస్తీర్నం 240చ.గ.లు, ఫ్లాట్ నం. 73 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.74 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.75 విస్తీర్ణం 240చ.గ.లు మరియు ఫ్లాట్ నం.76 విస్తీర్ణం 240చ.గ.లు పూర్తి విస్తీర్ణం 2764.16 చ.గ.లు సైటు, ఏదైతే "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" నిర్మాణము సరిహద్దులు: **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: ఫ్లాట్ నం.లు 64, 77కు సంబంధించిన సైటు, 115'-0", దక్షిణం: శ్యామల కిషోర్ రెడ్డికి చెందిన సైటు, 115'-0", తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, 218'-0", పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు, 214'-0", ఈ సరిహద్దుల్లో 2764.16చ.గ.లు (లేదా) 2311.11చ.మీ.ల సైటు మరియు ఏదైతే దీని ఈజిమెంట్& అప్పుర్టెనన్సెస్ మొ॥వాటితోపాటు దానిపై అన్ని ప్రస్తుత& తదుపరి నిర్మాణాలతో. **షెడ్యూలు-బి:** సైటు యొక్క పై పేర్కొన్న వాటాల కొరకు ఏదైతే నిర్మించబడుచున్న (ప్లింత్ & ఉమ్మడి ఏరియాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా) 1250చ.అ.ల పూర్తి విస్తీర్ణంతో "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" యొక్క మూడవ అంతస్తులో గల అసంపూర్తి రెండు బెడ్‌రూముల ఫ్లాట్ నం.402తోపాటు పూర్తి విస్తీర్ణం 2764.16చ.గ.లు (లేదా) 2311.11చ.మీ.లలో 46చ.గ.లు లేదా 38.46చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించలేని వాటా మొత్తం. సరిహద్దులు: (ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ నం.1134308001774 మరియు డిపాజిట్, ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్, మొ॥నవి) **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: లిఫ్టు& ఒపెన్ టు స్కై; దక్షిణం: ఒపెన్ టు స్కై; తూర్పు: ఒపెన్ టు స్కై; పడమర: ఉమ్మడి కారిడార్, ఈ సరిహద్దుల్లో ఒన అసంపూర్తి ఫ్లాట్ నం.402, మూడవ అంతస్తులో అనగా., అన్ని ప్రస్తుత& తదుపరి నిర్మాణాలతో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా ఈసిమెంట్స్, అప్పుటెనన్సెస్ మొ॥వాటితో సదరు "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" అపార్టుమెంట్ కాంప్లెక్స్ యొక్క స్టిల్ట్, గ్రౌండ్, మొదటి& రెండవ అంతస్తులపై అన్ని ఉమ్మడి& ఉమ్మడి హక్కులతోసహా.

ఆస్తి-7 శ్రీమతి బాచు పుణ్యవతిచే స్వంతమైన నివాసిత ఆస్తి (సేల్ డీడ్ పత్రం నం.2871/2021): షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురవూరు గ్రామపంచాయతి ఏరియా, కొప్పురవూరు గ్రామంలో గల డి. నం.26, ఎక.3.18సెంట్లు, డి.నం.27, ఎక.2.55సెంట్లు, డి.నం.28/1, ఎక.0.66.1/2సెంట్లు, డి.నం.30/1, ఎక.4.90సెంట్లు, పూర్తిగా నాలుగు నంబర్లలో ఒక సింగిల్ పీస్ ల్యాండ్ విస్తీర్ణం ఎక.11.29 1/2సెంట్లు మరియు డి.నం.26, ఎక.1.06సెంట్లు పూర్తిగా ఎక.12.35.1/2సెంట్లు వి.జి.టి.ఎం.ఉడా ఫైల్ నం.ఇ2/120/2014, ఎల్.పి.నం.19/2014/జిఎన్‌టి ప్లాన్ ప్రకారం, ఫ్లాట్ నం.65 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.66 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.67 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.68 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.69 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.70 విస్తీర్ణం 210.83చ.గ.లు, ఫ్లాట్ నం.71 విస్తీర్ణం 253.33చ.గ.లు, ఫ్లాట్ నం.72 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.73 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.74 విస్తీర్ణం 240చ.గ.లు ఫ్లాట్ నం.75 విస్తీర్ణం 240చ.గ.లు, మరియు ఫ్లాట్ నం.76 విస్తీర్ణం 240చ.గ.లు పూర్తి విస్తీర్ణం 2764.16చ.గ.లు సైటు ఏదైతే "క్యాపిటల్ స్క్వైర్" "బి-బ్లాక్" నిర్మాణంలో సరిహద్దులు: **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: ఫ్లాట్ నం.లు64,77, 11వ5'-0"కు సంబంధించిన సైటు, దక్షిణం: శ్యామల కిషోర్ రెడ్డికి చెందిన సైటు, 115'-0", తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, 218'-0", పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు, 214'-0", ఈ సరిహద్దుల్లో ఏవైతే దానిపై అన్ని ప్రస్తుత& భవిష్యత్ నిర్మాణాలతో దీని ఈజిమెంట్& అప్పుటెనన్సెస్ మొ॥వాటితోపాటు 2764.16చ.గ.లు (లేదా) 2311.11చ.మీ.ల సైటు యొక్క ఈసరిహద్దుల్లో. **షెడ్యూలు-బి:** పై పేర్కొన్న సైటు వాటా కొరకు ఏదైతే నిర్మించిన (ప్లింత్& ఉమ్మడి ఏరియా& స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా)తోసహా పూర్తి విస్తీర్ణం 1250చ.అ.లు పూర్తి విస్తీర్ణంతో "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" యొక్క మూడవ అంతస్తులో ఉన్న ఒక అసంపూర్తి రెండు బెడ్ రూముల ఫ్లాట్ నం.405తోసహా. సరహద్దులు: (ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ నం.1134308001777 మరియు డిపాజిట్, ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్, మొ॥నవి). **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: ఒపెన్ టు స్కై; దక్షిణం: ఒపెన్ టు స్కై; తూర్పు: ఒపెన్ టు స్కై; పడమర: ఉమ్మడి కారిడార్, ఈ సరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత & భవిష్యత్ నిర్మాణాలతో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా ఈజిమెంట్స్, అప్పుటెనెన్సెస్ మొ॥వాటి హక్కులతోసహా అన్ని ఉమ్మడి& ఉమ్మడి హక్కులుతోపాటు "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" అపార్టుమెంట్ కాంప్లెక్స్ యొక్క స్టిల్ట్, గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తుల పై అనగా.,మూడవ అంతస్తులో గల ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.405. **ఆస్తి-8: శ్రీబాచు శ్రీనివాస రెడ్డిచే స్వంతమైన నివాసిత ఆస్తి (సేల్ డీడ్ పత్రం నం.2870/2021): షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురవూరు గ్రామపంచాయతి ఏరియా, కొప్పురవూరు గ్రామంలోగల డి.నం.26, ఎక.3.18సెంట్లు, డి.నం.27, ఎక.2.55సెంట్లు, డి.నం.28/1, ఎక.0.66 1/2 సెంట్లు, డి.నం.30/1, ఎక.4.90సెంట్లు పూర్తిగా నాలుగు నంబర్లలో ఒక సింగిల్ పీస్ ల్యాండ్ విస్తీర్ణం ఎక.11.29.1/2 సెంట్లు మరియు డి.నం.26, ఎక.1.06సెంట్లు పూర్తిగా ఎక.12.35.1/2సెంట్లు వి.జి.టి.ఎం.ఉడా ఫైల్ నం.ఇ2/120/2014, ఎల్.పి.నం.19/2014/జిఎన్‌టి ప్లాన్ ప్రకారం, ఫ్లాట్ నం.65, విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.66 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.67 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.68 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.69 విస్తీర్ణం 220చ.గ.లు, ఫ్లాట్ నం.70 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.71 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.72 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.73 విస్తీర్నం 240చ.గ.లు, ఫ్లాట్ నం.74 విస్తీర్ణం 240చ.గ.లు, ఫ్లాట్ నం.75 విస్తీర్ణం 240చ.గ.లు మరియు ఫ్లాట్ నం.76 విస్తీర్ణం 240చ.గ.లు, "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్"యొక్క నిర్మాణంలో సైటు పూర్తి విస్తీర్ణం 2764.16చ.గ.లు. సరిహద్దులు: **సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: ఫ్లాట్ నం.లు 64,77,కు సంబంధించిన సైటు 115'-0", దక్షిణం: శ్యామల కిషోర్ రెడ్డికు చెందిన సైటు, 115'-0", తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, 218'-0", పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు, 214'-0". ఈసరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత& భవిష్యత్ నిర్మాణాలతో దీని ఈజిమెంట్& అపుర్టెనెన్సెస్ మొ॥వాటితోపాటు 2764.16చ.గ.లు (లేదా) 2311.11చ.మీ.లు విస్తీర్నం.

షెడ్యూలు-బి: పై పేర్కొన్న సైటు భాగం కొరకు ఏదైతే నిర్మించిన 1250చ.అ.లు (ప్లింత్& ఉమ్మడి ఏరియాలు& స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా) పూర్తి ఏరియా 1250చ.అ.లతో "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" యొక్క నాల్గవ అంతస్తులో గల ఒక అసంపూర్తి రెండు బెడ్ రూముల ఫ్లాట్ నం.512తోపాటు సైటు యొక్క పూర్తి విస్తీర్ణం 2764.16చ.గ.లు లేదా 2311.11చ.మీ.ల విస్తీర్ణంలో 46చ.గ.లు లేదా 38.46చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించలేని భాగం. సరిహద్దులు: (ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ నం.1134308001796 మరియు డిపాజిట్, ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్, మొ॥నవి)
సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు: ఉత్తరం: ఒపెన్ టు స్కై; దక్షిణం: ఒపెన్ టు స్కై& మెట్లు; తూర్పు: ఉమ్మడి కారిడార్; పడమర: ఒపెన్ టు స్కై; ఈ సరిహద్దుల్లో నాల్గవ అంతస్తులో గల ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.512 అనగా.,దానిపై అన్ని ప్రస్తుత & భవిష్యత్ నిర్మాణాలతో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా ఈజిమెంట్స్, అప్పుటెనన్సెస్ మొ॥వాటితోసహా అన్ని ఉమ్మడి హక్కులుతోపాటు సదరు "క్యాపిటల్ స్క్వైర్""బి-బ్లాక్" అపార్టుమెంట్ కాంప్లెక్స్ యొక్క పై స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ& మూడవ అంతస్తులుతోసహా. దాని అనుబంధ అన్ని ఈజిమెంట్స్/ సాధారణ హక్కులన్నింటితో రెండూ ప్రస్తుత& తదుపరి, నేలకు ఏదేని అటాచ్‌చేయబడిన అన్ని భవనములు& నిర్మాణాల లేదా నేలకు ఏదేని శాశ్వత ఫాస్టెనెడ్‌తోసహా.

తేది: 06.03.2024, ప్రదేశం: గుంటూరు **అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

Piramal Finance
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN: L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070-టి+91 22 3802 4000.
బ్రాంచ్ కార్యాలయం: డోర్ నెం.7-1-615, 616 & 617/ఎ, ఇంపెరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.

సంప్రదించు వ్యక్తి: 1) దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల-9493330003, 2) రమణ రావు-9849271633, 3) రోహన్ సావంత్-9833143013

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తదుపరి అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002** క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్‌ఎఫ్‌ఎల్‌గా తెలిసినది) యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా భౌతిక స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన"** క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల) సహ-రుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి వివరణ- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (04-03-2024)
లోన్ కోడ్ నెం: 02400006524, విజయవాడ (బ్రాంచ్), దుర్గా చింతలచెరువు (రుణగ్రహీత), సునీల్ చింతలచెరువు (సహ రుణగ్రహీత 1)	తేది.26-07-2019 రూ.25,68,572/- (రూ. ఇరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై రెండు మాత్రమే)	ఫ్లాట్ నెం:ఎస్ఎఫ్-203, రెండవ అంతస్తు, సద్గురు టవర్స్, రామాలయంవీధి, తాడిగడప (గ్రా) పెనమలూరు మండలం, కృష్ణా(జి) విజయవాడ కృష్ణా ఆంధ్రప్రదేశ్-520008లోని విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.203 & ఫ్లాట్ 204 మధ్య జాయింట్ వాల్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్ & మెట్ల	రూ. 10,50,000/- (రూ. పది లక్షల యాభై వేలు మాత్రమే)	రూ. 1,05,000/- (రూ. లక్షా ఐదు వేలు మాత్రమే)	రూ. 49,17,753/- (రూ.నలభై తొమ్మిది లక్షల పదిహేడు వేల ఏడు వందల యాభై మూడు మాత్రమే)
లోన్ కోడ్ నెం: 02400006506, విజయవాడ (బ్రాంచ్), లావణ్య సిరిగనగరి (రుణగ్రహీత), రామేశ్వర్ రెడ్డి సిరిగనగరి (సహ రుణగ్రహీత 1)	తేది.20-02-2020 రూ.32,27,230/- (రూ. ముప్పైరెండు లక్షల ఇరవైఏడు వేల రెండు వందల ముప్పై మాత్రమే)	ఏ-బ్లాక్, ఫ్లాట్ నెం.213, మొదటి అంతస్తు, సన్‌ఫ్లో వెర్ స్ప్లెండర్ సిటీ, సన్ ఫ్లవర్ కాలనీ & స్కూల్ వెనుక, చల్లపల్లి, కృష్ణ, చల్లపల్లి, కృష్ణా-520010లోని విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్& ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్	రూ. 17,00,000/- (రూ. పదిహేడు లక్షలు మాత్రమే)	రూ. 1,70,000/- (రూ. లక్ష డెబ్బై వేలు మాత్రమే)	రూ. 57,68,974/- (రూ. యాభై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు మాత్రమే)
లోన్ కోడ్ నెం: 02400006910, విజయవాడ (బ్రాంచ్), సురేష్ సుందరదాసు (రుణగ్రహీత), సుజాత సుందరదాసు (సహ రుణగ్రహీత 1)	తేది: 20-02-2020 రూ. 40,32,689/- (రూ. నలభై లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)	డోర్ నెం 20-28/1, రమ్య అపార్ట్‌మెంట్ రోడ్ వెస్ట్ ఇబ్రహీంపట్నం, రమ్య అపార్ట్‌మెంట్ దగ్గర, కృష్ణ ఇబ్రహీంపట్నం, విజయవాడ కృష్ణా ఆంధ్రప్రదేశ్-521456 లోని విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: మెట్లు, కామన్ కారిడార్ & ఒపెన్ టు స్కై, దక్షిణం:ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	రూ. 36,20,700/- (రూ. ముప్పై ఆరు లక్షల ఇరవై వేల ఏడు వందలు మాత్రమే)	రూ. 3,62,070/- (రూ. మూడు లక్షల అరవై రెండు వేల డెబ్బై మాత్రమే)	రూ. 63,84,718/- (రూ. అరవై మూడు లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల పద్దెనిమిది మాత్రమే)
లోన్ కోడ్ నెం: 02400005624, విజయవాడ (బ్రాంచ్), ఉషా కిరణ్ కోకా (రుణగ్రహీత), వెంకట నాగమహేష్ కోకా (సహ-రుణగ్రహీత1)	తేది: 22-05-2021 రూ.24,69,453/- (రూ. ఇరవై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల యాభై మూడు మాత్రమే)	డి.నెం: 18/299, వార్డ్ నెం: 18, కొక్కువారి వీధి, షాదీఖానా రోడ్ ఏరియా, అప్సర లాడ్జ్ వెనుక వైపు ప్రాంతం, ఇంగ్లీష్-పల్లెం, మచిలీపట్నం కృష్ణా ఆంధ్రప్రదేశ్-521001 లోని విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల డి. నెం:18/ 278 & ఇతరుల ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు& డోర్ నెం.18// 299 పార్ట్, తూర్పు: డోనర్స్ ల్యాండ్ లాక్డ్ ప్రాపర్టీ, పడమర: రోడ్ & కె.ఎన్.ఎస్.ఎస్.ఎస్.రావు	రూ. 23,00,000/- (రూ. ఇరవై మూడు లక్షలు మాత్రమే)	రూ. 2,30,000/- (రూ. రెండు లక్షల ముప్పై వేలు మాత్రమే)	రూ. 38,84,477/- (రూ. ముప్పై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై ఏడు మాత్రమే)
లోన్ కోడ్ నెం: 10600001221, గుంటూరు (బ్రాంచ్), యోగేష్ కుమార్ అవస్థి (రుణగ్రహీత), విజయ్ కుమార్ అవస్థి (సహ-రుణగ్రహీత 1)	తేది:19-08-2020 రూ.15,13,842/- (రూ. పదిహేను లక్షల పదమూడు వేల ఎనిమిది వందల నలభై రెండు మాత్రమే)	ఆస్తి అసిస్ట్ నెం.160839, డోర్ నెం.23/1 గాయత్రినగర్, 1వ లైన్, భవానీ టవర్స్ దగ్గర, భానుప్రసాద్ కాలనీ దగ్గర, లాల్‌పురం రోడ్ దగ్గర, గుంటూరు గుంటూరు ఆంధ్రప్రదేశ్-522001లోని విస్తీర్ణం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇతరులు, తూర్పు: గౌస్ పీరా, పడమర: ఎస్‌కె ఇస్మాయిల్, జబీవుల్లా, మక్బుల్ అహ్మద్	రూ. 12,06,900/- (రూ. పన్నెండు లక్షల ఆరువేల తొమ్మిది వందలు మాత్రమే)	రూ. 1,20,690/- (రూ. లక్ష ఇరవై వేల ఆరు వందల తొంభై మాత్రమే)	రూ. 25,81,300/- (రూ. ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందలు మాత్రమే)

ఇ-వేలం తేది: 27-03-2024, ఉ॥11.00గం.ల నుండి మ.2.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 26-03-2024, సా.4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి, www.piramalfinance.com/e-Auction.html లో కల్పించిన లింక్‌ను చూడండి లేదా piramal.auction@piramal.com పై మాకు ఇమెయిల్ చేయండి.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తిగా సెక్షన్13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంచేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలు చేయబడుతుంది.

తేది: 09 మార్చ్, 2024
ప్రదేశం: క్రిష్ణ, గుంటూరు, విజయవాడ

సం/- (అధీకృత అధికారి),
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ముగ్గురు స్నేహితులు

రంగాపురంలో రాము, సోము, రవి ముగ్గురు స్నేహితులు. వారంతా ఎనిమిదో తరగతి చదువుతున్నారు. రాము చాలా తెలివైన విద్యార్థి. సోము, రవికి మాత్రం చదువుపై శ్రద్ధ లేదు. ప్రతి పరీక్షలో రాముకి మంచి మార్కులు వచ్చేవి. ఉపాధ్యాయులు ఎంతో మెచ్చుకునేవారు. రాముని మెచ్చుకుంటూనే పక్కనే ఉన్న సోముని, రవిని మాత్రం అసలు పట్టించుకునేవారు కాదు. కొంతమంది ఉపాధ్యాయులైతే రాముని చూపించి, 'మీరు కూడా మీ స్నేహితుడిలాగా బాగా చదువుకోవొచ్చు కదా!' అని తిట్టేవారు.

సోము, రవికి ఈ విషయం అసలు నచ్చలేదు. రాము బాగా చదువుతున్నాడు కాబట్టే అందరూ తమని అసహ్యించుకుంటున్నారని భావించారు. ఎలాగైనా రాముని కూడా తమలాగా మార్చేయాలని ఆలోచించారు. రాము దగ్గరికి వెళ్లి, 'రామూ ఎప్పుడూ ఆ పుస్తకాలు పట్టుకునే కూర్చుంటావా? మాతో ఆడుకోవచ్చు కదా!' అని అడిగారు. అప్పటికే హోంవర్క్స్ అన్నీ పూర్తి చేసేసిన రాము వారితో కలిసి ఆడుకున్నాడు.

ప్రతి రోజూ ఇలాగే జరిగింది. ఇంతలో పరీక్షలు వచ్చాయి. సోము, రవికి తక్కువ మార్కులు వచ్చాయి. రాము మాత్రం క్లాస్ ఫస్ట్ వచ్చాడు. 'ఇదేంటి నువ్వు మాతో ఆడుకున్నావు కదా! ఎప్పుడు చదువుకున్నావు?' అని రాముని ప్రశ్నించారు. 'చూడండి ఫ్రెండ్స్... మీరు పిలిచే సమయానికి నా హోంవర్క్స్ అన్నీ పూర్తి చేసుకుంటున్నాను. ఇంటికి వచ్చాక పాఠాలన్నీ చదువుకుంటున్నాను. మీరు కూడా నాలాగే చేయొచ్చు. ఆటలు ఆడుకుంటూనే చదువుపై కూడా శ్రద్ధ పెట్టండి. మీకు అర్థమయ్యేలా చెయ్యాలనే నేను మీతో వచ్చాను' అని చెప్పాడు. సోము, రవికి తాము చేసిన తప్పేంటో తెలిసింది. ఇకనుండి ఆటలతో పాటు, చదువుపై కూడా శ్రద్ధ పెట్టాలని బలంగా నిశ్చయించుకున్నారు.

– పి.లిఖిత, 8వ తరగతి,రాయిలాపూర్.

జత చేయండి!

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మలోని భాగాలు విడివిడిగా ఇచ్చాం. వాటి పక్కనే ఉన్న అంకెల సాయంతో ఏ భాగం ఎక్కడ సరిపోతుందో జత చేయండి. చూద్దాం.



నేను గీసిన బొమ్మ

డి.అజయ్ కుమార్,
5వ తరగతి,
ఎంపిపి స్కూలు, కొత్త మాలపల్లి,
ముదినేపల్లి మండలం,
ఏలూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చట్టబద్ధమైన 'మద్దతు'తోనే

రైతుకు మనుగడ

- రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలి
- బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలను ప్రతిఘటించాలి
- మహారాష్ట్ర పత్తి, సోయాబీన్ రైతుల సదస్సులో డాక్టర్ మధుర స్వామినాథన్

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ఇవ్వాలని, దీనికి చట్టబద్ధత కల్పించాలని, అప్పుడే రైతుకు మనుగడకు భరోసా కలుగుతుందని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె డాక్టర్ మధుర స్వామినాథన్ తెలిపారు. బెంగుళూరులోని భారత గణాంక సంస్థకు చెందిన ఆర్థిక విశ్లేషణ (ఎకనామిక్ అనాలిసిస్) విభాగంలో ఆమె ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అనుబంధ మహారాష్ట్ర పత్తి, సోయాబీన్ రైతుల సంఘం రాష్ట్ర సదస్సులో శుక్రవారం ఆమె ప్రసంగించారు. ఎఐకెఎస్ మహారాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీడ్ జిల్లాలోని మజల్‌గావ్‌లో ఈ సదస్సు జరిగింది. ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వెయ్యి మంది పైగా ప్రతినిధులు హాజరయ్యారు. మధుర స్వామినాథన్ ప్రారంభోపన్యాసం చేయగా ముగింపు ప్రసంగాన్ని కిసాన్‌సభ జాతీయ అధ్యక్షులు అశోక్ థావలే చేశారు. మధుర స్వామినాథన్ మాట్లాడుతూ విదర్భ, మరఠ్వాడా ప్రాంతాలలో అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు బలవన్మరణం చేసుకోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న రెండు ప్రధాన పంటలు పత్తి, సోయాబీన్ పండించే ఈ ప్రాంతాల్లోనే రైతుల దుస్థితి ఇలావుంటే ఇక దేశంలోని ఇతర ప్రాంతాల రైతుల పరిస్థితి ఇంకెంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కనీస మద్దతు ధర లభించకపోవడమే ఇందుకు ముఖ్యకారణమని ఆమె విశ్లేషించారు. కుల, మతాల వారీగా ప్రజలను విభజించే బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలను ఎదుర్కొని, ప్రజల వాస్తవ సమస్యలు, వాటికి గల కారణాలపై దృష్టి సారించే విధంగా ప్రతిఘటనా పోరాటాన్ని నిర్మించడంపై దృష్టి సారించాలని ఆమె పిలుపునిచ్చారు. పత్తి, సోయాబీన్‌తో పాటు దేశంలో పండే అన్ని పంటలకు లాభదాయకమైన ఎంఎస్‌పి కల్పించేందుకు చట్టపరమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పత్తి, సోయాబీన్ రైతుల సదస్సు సందర్భంగా నగరంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అశోక్ థావలే తదితరులు, (ఇన్‌సెట్‌లో) సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ మధుర స్వామినాథన్

బిజెపిని ఓడించేందుకు రైతులు కదలాలి : అశోక్ థావలే

ప్రజా, రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బిజెపిని ఓడించేందుకు రైతులంతా ఏకతాటిపై నడిచి కృషి చేయాలని కిసాన్‌సభ అధ్యక్షులు అశోక్ థావలే పిలుపునిచ్చారు. ఎంఎస్‌పి, రుణమాఫీ, పంటల బీమా, పెన్షన్ తదితర సమస్యలపై జాతీయోద్యమాన్ని నిర్మించాల్సిన అవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. కిసాన్‌సభ, కేంద్ర కార్మిక సంఘాల వేదిక నేతృత్వంలో ఇప్పటికే దేశవ్యాప్త పోరాటానికి పిలుపునిచ్చిందని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని, దానికి వంత పాడుతున్న పార్టీలను ఓడించాలని కోరారు. ఇందుకోసం తమతమ ప్రాంతాల్లో అన్నదాతలు ముమ్మర ప్రచారం సాగించాలని విన్నవించారు.

ఈ సదస్సులో ఎఐకెఎస్ మాజీ అధ్యక్షులు క్రాంతిసిన్హ్ నానా పాటిల్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు గంగాధర్ అప్పా బురాండే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ నవాలే, నాయకులు అజయ్ బురాండే, దత్తా దాకే తదితరులు పాల్గొన్నారు.

పత్తికి రూ.12 వేలు ఎంఎస్‌పి ఇవ్వాలి

పత్తికి క్వింటాల్‌కు రూ.12 వేలు, సోయాబీన్‌కు రూ.8 వేలు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కల్పించాలని సదస్సు తీర్మానం చేసింది. ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం ప్రకారం అన్ని పంటలకు ఎంఎస్‌పి కల్పించాలని సదస్సు డిమాండ్ చేసింది.

ఉన్నత విద్యలో మహిళా ప్రాతినిధ్యం తక్కువే

- అఖిల భారత సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో మహిళల ప్రవేశాన్ని పెంచేందుకు, లింగ సమానత్వాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదు. ఉన్నత విద్యా సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం ఇప్పటికీ తక్కువగానే ఉంటోంది. ఉన్నత విద్యపై కేంద్ర విద్యా శాఖ నిర్వహించిన అఖిల భారత సర్వేలో ఈ విషయం బయటపడింది. లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో ఉన్నత విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే శాఖాధిపతులు, డీన్ లేదా వైస్ ఛాన్సలర్ వంటి నాయకత్వ పదవుల్లో మహిళలకు పురుషులతో సమాన ప్రాతినిధ్యం కల్పిస్తే ఈ పాత్రకు మరింత ప్రాధాన్యత ఏర్పడుతుంది. నాణ్యమైన ఉన్నత విద్యను, పరిశోధనను పెంచే దిశగా మహిళలు లింగ పరంగా సమతూకమైన వైఖరిని ప్రదర్శిస్తారు. అయితే విద్యా వ్యాప్తి జరుగుతున్నప్పటికీ ఉన్నత విద్యా సంస్థల్లో నాయకత్వ స్థానాలను ఎంపిక చేసుకోవడంలో మహిళలు ముందుకు రావడం లేదు. వివిధ ఆర్థిక, సామాజిక అంశాలే దీనికి కారణమని సర్వే తెలిపింది. 'ఉన్నత విద్యలో మహిళలు' అనే అంశంపై 2021లో యునెస్కో ఓ నివేదికను విడుదల చేసింది. విద్యావేత్తలు, పరిశోధకుల్లో మహిళలు ఉన్నత స్థానాలు పొందడం లేదని ఈ నివేదిక తెలిపింది. దిగువ స్థాయిలో ఉపాధ్యాయ సిబ్బందిలో మహిళల ప్రాతినిధ్యం బాగా ఎక్కువగానే ఉన్నప్పటికీ ఉన్నత స్థాయిలో మాత్రం తక్కువగా ఉన్నదని ఆ నివేదిక వివరించింది.

2019–20లో ప్రాథమిక స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేసిన మహిళల సంఖ్య పురుషుల సంఖ్యను అధిగమించిందని విద్యా మంత్రిత్వ శాఖ ప్రచురించిన నివేదిక పేర్కొంది. అయితే అప్పర్ ప్రైమరీ, ఆపై స్థాయిలో ఉండే పోస్టుల్లో మాత్రం పురుష ఉపాధ్యాయుల సంఖ్యే అధికంగా ఉంది. ఉన్నత విద్యలో ప్రవేశాన్ని స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) ఆధారంగా లెక్కిస్తారు. 18–23 సంవత్సరాల వయసున్న వారిలో ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన వారి నిష్పత్తిగా జీఈఆర్ ను పరిగణనలోకి తీసుకుంటారు. ఓ నివేదిక ప్రకారం అఖిల భారత స్థాయిలో పురుష జనాభా స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) 2012–13లో 22.7% నుండి 28.3%కి పెరగ్గా అదే కాలంలో మహిళల జీఈఆర్ 20.1% నుండి 28.5%కి పెరిగింది. 2019–20లో తొలిసారిగా మహిళా విద్యార్థుల సంఖ్య పురుష విద్యార్థుల కంటే పెరిగింది.

2021–22లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిమానిస్ట్రేటర్లు, తాత్కాలిక ఉపాధ్యాయులు, విజిటింగ్ టీచర్ల సంఖ్య 16 లక్షలు ఉండగా వారిలో 43% మంది మహిళలే. యూనివర్సిటీ స్థాయిలో 2.50 లక్షల మంది ఉపాధ్యాయులు ఉండగా వారిలో 38.4% మంది మాత్రమే మహిళలు. కళాశాల స్థాయిలో 11.8 లక్షల ఉపాధ్యాయులు ఉండగా వారిలో 44.4% మంది మహిళలు ఉన్నారు. బీహార్, జార్ఖండ్‌లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య బాగా తక్కువగా ఉంది. కేరళ, పంజాబ్, హర్యానా, చండీఘర్, మేఘాలయ, నాగాలాండ్, ఢిల్లీ, గోవాలో మాత్రం పురుష ఉపాధ్యాయుల కంటే మహిళా ఉపాధ్యాయులే ఎక్కువ. ఉన్నత విద్యలో మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ల ప్రాతినిధ్యం బాగా తక్కువగా ఉంది. ఆపై స్థాయి ఉద్యోగాలలో అయితే వారి ప్రాతినిధ్యం మరింత తగ్గింది. జాతీయ స్థాయిలో 2021–22లో అసిస్టెంట్ ప్రొఫెసర్లలో 44.41% మంది మహిళలు ఉండగా అసోసియేట్ ప్రొఫెసర్లుగా 37.85%, ప్రొఫెసర్లుగా 29.52% మంది మహిళలు మాత్రమే పనిచేస్తున్నారు. 2011–12 నుండి 2021–22 వరకూ దేశంలో అన్ని స్థాయిలో మహిళా విద్యావేత్తల సంఖ్య కేవలం 4% మాత్రమే పెరిగింది.

మణిపూర్‌లో ఆర్మీ అధికారి అపహరణ

ఇంఫాల్ : మణిపూర్‌లో ఆర్మీ అధికారిని దుండగులు అపహరించారు. ఆయన ఇంటి నుంచే దుండగులు అపహరించినట్లు సైనిక అధికారులు తెలిపారు. మణిపూర్‌లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. గత ఏడాది మేలో సరిహద్దు రాష్ట్రంలో జాతిహింస ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు అపహరణకు గురవుతున్నారు. తాజాగా ఘటనలో ఆర్మీ అధికారిని కొన్సామ్ ఖేదా సింగ్‌గా గుర్తించారు. ఆయన తౌబల్ జిల్లాకు చెందిన జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ (జెసిఓ). ఖేదా సింగ్ తన ఇంట్లోనే ఉన్నప్పుడు శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి.. అతన్ని వాహనంలో తీసుకెళ్లారని ఆర్మీ అధికారులు తెలిపారు. దీనిపై సమాచారం అందిన వెంటనే సెక్యూరిటీ ఏజెన్సీల సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని, 102 నేషనల్ హైవేపై ఉన్న అన్ని వాహనాల్ని తనిఖీ చేశామని, అయినప్పటికీ ఖేదాసింగ్ కనిపించలేదని తెలిపారు. గతేడాది మే 2023 నుండి ఇది నాల్గో సంఘటన. సెలవుల్లో ఉన్న సైనికులు, విధుల్లో ఉన్నవారు లేదా వారి బంధువుల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని భద్రతాధికారులు తెలిపారు.

విద్యుత్ వెలుగుల్లో కోటప్పకొండ



విద్యుత్తు వెలుగుల్లో పల్నాడు జిల్లా నర్సరావుపేట మండలం కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామి ఆలయం, కొండ దిగువ భాగంలో కొలువుదీరిన ప్రభలు

రోహిత్, శుభ్‌మన్ సెంచరీలు

- భారత్ 473/8
- 255పరుగుల ఆధిక్యత

ధర్మశాల: చివరి, ఐదోటెస్ట్‌లోనూ టీమిండియా పట్టు బిగిస్తోంది. రెండోరోజైన శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరికి తోడు సర్ఫరాజ్ ఖాన్, దేవదత్ పటీధర్ కూడా అర్ధసెంచరీలతో రాణించడంతో టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యత లభించింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు చేసింది. క్రీజ్‌లో కుల్‌దీప్ యాదవ్ (27), జస్‌ప్రీత్ బుమ్రా (19) ఉన్నారు. అంతకుముందు రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110) సెంచరీలతో కదం తొక్కారు. యశస్వి జైస్వాల్ (57), దేవదుత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్(56) అర్ధశతకాలు సాధించారు. ఇంగ్లండ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ (4/170) నాలుగు వికెట్లు తీసినప్పటికీ.. పరుగులను నియంత్రించలేకపోయాడు. ప్రస్తుతం టీమిండియా ఆధిక్యం 255 పరుగులు. తొలి ఇన్నింగ్స్‌లో ఉంది. ఓవర్‌నైట్ స్కోర్ వికెట్ నష్టానికి 135 పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన టీమిండియాను రోహిత్, గిల్ 171 పరుగులు జోడించారు. ఈ క్రమంలో వీరిద్దరూ సెంచరీలు పూర్తి చేశారు. చాలా రోజుల తర్వాత బౌలింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తొలి బంతికే రోహిత్ క్లీన్ బౌల్డయ్యాడు. అయితే, స్వల్ప వ్యవధిలో రోహిత్–గిల్ ఔట్ కావడంతో టీమ్‌ఇండియా ఇబ్బందుల్లో పడినట్లు అనిపించినా కోలుకోగలిగింది. అరంగేట్ర బ్యాటర్ దేవదుత్ పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్ అర్ధశతకాలతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. దీంతో తొలి ఐదుగురు బ్యాటర్లు 50+ స్కోర్లు చేయడం విశేషం. మరోసారి ఇంగ్లాండ్ బౌలర్లు విజంభించి పడిక్కల్, ధ్రువ్ జురెల్ (15), రవీంద్ర జడేజా (15), రవిచంద్రన్ అశ్విన్ (0)ను ఔట్ చేశారు. వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ కావడం గమనార్హం. అయితే, కుల్‌దీప్ యాదవ్ – జస్‌ప్రీత్ బుమ్రా క్రీజ్‌లో పాతుకుపోయారు. ఇప్పటికే తొమ్మిదో వికెట్‌కు 108 బంతుల్లో 45 పరుగులు జోడించారు.

రోహిత్(103) శుభ్‌మన్(110)

అరంగేట్రం టెస్ట్‌లోనే అర్ధసెంచరీ చేసిన పడిక్కల్

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 218పరుగులు

ఇండియా తొలి ఇన్నింగ్స్ : జైస్వాల్ (స్టంప్)ఫోక్స్ (బి)బషీర్ 57, రోహిత్ శర్మ (బి)స్టోక్స్ 103, శుభ్‌మన్ (బి)ఆండర్సన్ 110, పడిక్కల్ (బి)బషీర్ 65, సర్ఫరాజ్ ఖాన్ (సి)రూట్ (బి)బషీర్ 56, జడేజా (ఎల్‌బి)హార్ట్‌లీ 15, ధృవ్ జురెల్ (సి)డకెట్ (బి)బషీర్ 15, అశ్విన్ (బి)హార్ట్‌లీ 0, కుల్దీప్ (బ్యాటింగ్) 27, బుమ్రా (బ్యాటింగ్) 19, అదనం 8. (120 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 473పరుగులు. **వికెట్ల పతనం:** 1/104, 2/275, 3/279, 4/376, 5/403, 6/427, 7/427, 8/428 **బౌలింగ్:** ఆండర్సన్ 14–1–59–1, వుడ్ 15–1–89–0, హార్ట్‌లీ 39–3–126–2, బషీర్ 44–5–170–4, స్టోక్స్ 5–1–17–1, రూట్ 3–0–8–0

దేశ దేశాల్లో మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ మహిళా సంఘాలు చేపట్టిన ప్రదర్శన

లండన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాన వేతనం చెల్లించాలని, పునరుత్పత్తి హక్కులు, విద్య, న్యాయం, నిర్ణయం తీసుకునే ఉద్యోగాలు కల్పించాలని, ఇతర ముఖ్యమైన అవసరాలను తీర్చాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంవత్సరం కనీసం 71 మంది మహిళలు హత్యకు గురైన టర్కీతో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు మహిళల హక్కులకు హామీ ఇస్తున్నామన్న మాటలు కోటలు దాటుతున్నా, ఆచరణ గడప దాటనందునే మహిళలు ఈ విధంగా వీధుల్లోకి రావాల్సివచ్చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని 1977లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా గుర్తించింది, మహిళలు ప్రపంచవ్యాప్తంగా తమ హక్కులను గెలుచుకోవడానికి, మెరుగుపరచడానికి చేసే పోరాటాలను స్మరించుకునే రోజుగా దీనిని పాటిస్తున్నారు.

బుర్కినా ఫాసో, రష్యా క్యూబాతో సహా 20కి పైగా దేశాల్లో ఈ రోజును అధికారిక సెలవుదినం.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఇప్పటికీ అధికారిక సెలవుదినమే అయినప్పటికీ, మహిళలు విద్యతో సహా పెద్ద అవరోధాలు, ఆంక్షలను ఎదుర్కొంటున్నారు, అక్కడ బహిరంగంగా బురఖా లేదా హిజాబ్ ధరించమని తాలిబాన్లు బలవంతం చేస్తున్నారు. ప్రయాణ సమయంలో మగ బంధువులు వెంట ఉండాలని తాలిబాన్ల ఆంక్షలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అమెరికాలో అబార్షన్‌కు సంబంధించిన ఫెడరల్ హక్కును హామీ ఇచ్చే 1973 రో వి వేడ్ తీర్పును సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఇది మహిళల పునరుత్పత్తి హక్కులను రద్దు చేయడమేనని మహిళా సంఘాలు నిరసించాయి. అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా స్పష్టంగా హామీ ఇచ్చిన ఏకైక దేశంగా ఫ్రాన్స్ సోమవారం అవతరించింది. ఇతర చోట్ల, మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బహిరంగంగా జరుపుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తోంది. టర్కీలో గత సంవత్సరం ఇస్తాంబుల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ మార్చ్‌పై అధికారికంగా నిషేధం విధించారు. ఈ ఆంక్షలను ధిక్కరించి వీరోచితంగా పోరాడిన మహిళలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది. ప్రదర్శకులను చెదరగొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించడం, వందలాదిమందిని అదుపులోకి తీసుకోవడం వంటి అణచివేత చర్యలకు పాల్పడింది. ఈ ఆంక్షలను ధిక్కరించి సుమారు రెండు గంటల పాటు మహిళలు నిరసన తెలపడం విశేషం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు టర్కీలో కనీసం 71 మంది మహిళలు హత్యకు గురయ్యారు.'వియ్ విల్ స్టాప్ ఫెమిసైడ్స్' వేదిక తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం టర్కీలో 403 మంది మహిళలు హత్యకు గురయ్యారు, వారిలో ఎక్కువ మంది ప్రస్తుత లేదా మాజీ జీవిత భాగస్వాములు , వారికి సన్నిహితంగా ఉన్న ఇతర పురుషుల చేతిలో హత్యగావించబడినవారే. ఈ వేదిక సెక్రటరీ జనరల్ ఫిదాన్ అటాసెలిమ్ మాట్లాడుతూ పురుషులు "మహిళల పురోగతిని అణచివేయడానికి హింసాత్మకంగా ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు.

తొలిరౌండ్‌లోనే ఓడిన సుమిత్ నాగల్

ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ

న్యూయార్క్: ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ ఆటగాడు సుమిత్ నాగల్ తొలిరౌండ్‌లో ఓటమిపాలయ్యాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 101వ స్థానంలో ఉన్న సుమిత్.. శుక్రవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో వరుససెట్లలోనే కెనడాకు చెందిన ఎం. రోనిక్ చేతిలో ఓడాడు. టాప్‌సీడ్ రఫెల్ నాదల్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మెయిన్ డ్రాకు అర్హత సాధించిన సుమిత్ తొలిరౌండ్‌లో 6–3, 6–3తేడాతో రోనిచ్ చేతిలో ఓడాడు. రోనిక్ 9 ఏస్‌లను సంధించడంతోపాటు 76శాతం తొలి సర్వీసులను నిలబెట్టుకొన్నాడు. అన్‌సీడెడ్ క్రీడాకారిణునిగా ఈ టోర్నీ బరిలోకి దిగిన నాగల్‌పై రోనిక్ తొలి సెట్‌నుంచే పై చెయ్యి సాధించాడు. తొలి, రెండు సెట్‌లలో రెండు బ్రేక్ పాయింట్లు చేజార్చుకొని సుమిత్ ఓటమిపాలయ్యాడు.

న్యూజిలాండ్ 162ఆలౌట్

క్రైస్ట్‌చర్చ్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండోటెస్ట్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు తడబడ్డారు. దీంతో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ లాథమ్(38), కెప్టెన్ సోథీ(26), హెన్రీ(29) టాప్ స్కోరర్స్. మాజీ కెప్టెన్ విలియమ్సన్(17), రవీంద్ర(4), మిచెల్(4) నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లు హేజిల్‌వుడ్‌కు ఐదు, స్టార్క్‌కు మూడు, కమిన్స్, గ్రీన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 124పరుగులు చేసింది.

సెమీస్‌కు సాత్విక్-చిరాగ్

క్వార్టర్స్‌లో ఓడిన సింధు

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మహిళల సింగిల్స్‌లో పివి సింధు ఓటమిపాలవ్వగా.. పురుషుల డబుల్స్‌లో స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి–చిరాగ్ శెట్టి జంట సెమీస్‌కు చేరింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో సింధు 2వ సీడ్ చెన్–యుఫీ(చైనా) చేతిలో మూడుసెట్ల హోరాహోరీ పోరులో ఓటమిపాలైంది. ఉత్కంఠభరితంగా సాగిన ఆ పోటీలో సింధు 24–22, 17–21, 18–21తేడాతో చైనా షట్లర్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. తొలి గేమ్‌ను హోరాహోరీ పోరులో నెగ్గిన సింధు.. ఆ తర్వాత రెండు గేమ్‌లలోనూ చివరివరకు పోరాడినా ఆ గేమ్‌లను చేజిక్కించుకోలేకపోయింది. ఇక పురుషుల డబుల్స్ స్టార్ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి 21–19, 21–13 తేడాతో మలేషియాకు చెందిన సుపక్ జొంకో–కిట్టుంపోంగ్‌లను చిత్తుచేశారు. ఈ మ్యాచ్ కేవలం 41 నిమిషాల్లోనే ముగిసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68